RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDiA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 94, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 08 - జూలై - 2025 , వెల రూ.5/-

### బ్రిక్స్ దేశాలకు ట్రంప్ 'టారిఫ్' హెచ్చరిక.. స్పందించిన చైనా

బ్రిక్స్ దేశాలకు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరిక




అమెరికాకు వ్యతిరేకంగా వెళ్తే 10 శాతం అదనపు సుంకాలు

ట్రంప్ ప్రకటనపై వెంటనే స్పందించిన చైనా

సుంకాల పోరులో విజేతలు ఉండరన్న డ్రాగన్

### సీఎం చెప్పినా సరే కుదరదు పొమ్మన్న స్కూలు యాజమాన్యం

యూపీలో ఏడో తరగతి బాలిక ఫీజు మాఫీపై రాజకీయ రగడ




బాలిక ఫీజు మాఫీ చేపిస్తానంటూ సీఎం యోగి హామీ

మాఫీ చేయడం కుదరదని తేల్చిచెప్పిన యాజమాన్యం

యోగి సర్కారుపై మండిపడ్డ ప్రతిపక్ష నేత అఖిలేశ్ యాదవ్

### గాలి నుంచి మంచినీళ్లు.. అద్భుత పరికరాన్ని సృష్టించిన శాస్త్రవేత్తలు!




గాలిలోని తేమ నుంచి మంచినీటిని తయారుచేసే టెక్నాలజీ

రోజుకు 6 లీటర్ల నీరు.. గాలి నుంచే ఉచితంగా మంచినీరు

అమెరికా ఎంఐటీ శాస్త్రవేత్తల సరికొత్త ఆవిష్కరణ




### దానం నాగేందర్ ఢిల్లీ పయనం.. మంత్రి పదవిపైనే గురి!

- ఏఐసీసీ అగ్రనేతలతో భేటీ అయ్యే అవకాశం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్‌దేనని ధీమా
- సీఎం సవాల్‌ను స్వీకరించాలంటూ కేటీఆర్‌కు హితవు

### అక్కడ ఏ ఒక్క ఇంటి జోలికి వెళ్లలేదు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్




'హైడ్రా ఎప్పుడూ పేదల పక్షపాతిగానే ఉంటుందని' కమిషనర్ ఏవీ రంగనాథ్ పునరుద్ఘాటించారు. హైడ్రా విజన్ అండ్ ఎజెండా అనే అంశంపై 'ఎక్స్' వేదికగా ఫ్యాక్ట్ చెక్ తెలంగాణ ఏర్పాటు చేసిన 'ప్రశ్నలు-జవాబులు' కార్యక్రమంలో కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదివారంవర్చువల్‌గాపాల్గొన్నారు. దేశ-విదేశాల నుంచి అనేక మంది అడిగిన ప్రశ్నలకు

# ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్రమంత్రికి కీలక విజ్ఞప్తి!

## సీఎం రేవంత్ చేతుల మీదుగా వన మహోత్సవం ప్రారంభం

- ★ ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో రేవంత్ భేటీ
- ★ తెలంగాణలో జాతీయ క్రీడలు నిర్వహించాలని విజ్ఞప్తి
- ★ 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' రాష్ట్రానికి కేటాయించాలని కోరిక
- ★ క్రీడా వసతుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని మనవి
- ★ క్రీడాకారులకు రైలు ఛార్జీల రాయితీ పునరుద్ధరించాలని డిమాండ్






హైదరాబాద్: తెలంగాణలో క్రీడారంగానికి పెద్దపీట వేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సమావేశమయ్యారు. తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా మార్చేందుకు అవకాశం కల్పించాలని ఈ భేటీలో ఆయన కేంద్రమంత్రిని కోరారు. రాష్ట్రంలో 'ఖేలో ఇండియా'తో పాటు ప్రతిష్ఠాత్మకమైన 40వ జాతీయ క్రీడలను నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ విన్నవించారు. ఈ మెగా ఈవెంట్ల నిర్వహణకు తెలంగాణ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. క్రీడల నిర్వహణకు అవసరమైన శిక్షణ, వసతుల కల్పన కోసం 'ఖేలో ఇండియా' పథకం కింద ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. అదేవిధంగా, జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లే క్రీడాకారులకు గతంలో రైలుఛార్జీల్లోఅందిస్తున్న రాయితీని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ఉగ్రవాద బాధితులను, మద్దతుదారులను ఒకేలా చూడలేం
### బ్రిక్స్ వేదికగా పాక్‌పై మోదీ ఘాటు వ్యాఖ్యలు

- బ్రిక్స్ సదస్సులో పాకిస్థాన్‌పై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు
- జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించిన బ్రిక్స్ దేశాలు
- ఉగ్రవాదంపై పోరుకు కట్టుబడి ఉన్నామని సంయుక్త ప్రకటన




ఢిల్లీ: ఉగ్రవాద బాధితులను, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారిని ఒకే తక్కెడలో తూయలేమని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. బ్రెజిల్‌లో జరుగుతున్న బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఉగ్రవాదానికి మద్దతిస్తున్న పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదం విషయంలో కొందరు




### మీడియాపై దాడులు చేస్తే ఖబడ్దార్: రామచందర్ రావు

మీడియా సంస్థలకు రక్షణ కల్పించాలని రామచందర్ రావు డిమాండ్

దాడులు కొనసాగితే టీ న్యూస్ అంతు చూస్తామని హెచ్చరిక

### రంభపురి పీఠాధిపతి వ్యాఖ్యలు.... సీఎం పదవిపై మరోసారి స్పందించిన డీకే శివకుమార్




తాను ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకోవడంలో తప్పులేదని వ్యాఖ్య

అయితే తామంతా పార్టీకి కట్టుబడిన సైనికులమని స్పష్టీకరణ

రంభపురి పీఠాధిపతి వ్యాఖ్యల నేపథ్యంలో స్పందించిన డిప్యూటీ సీఎం

ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని ఇప్పటికే స్పష్టం చేసిన సిద్ధరామయ్య

ఢిల్లీ: కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సంబంధించిన రాజకీయ చర్చల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు తనను ముఖ్యమంత్రిగా

### వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్సిటీ వివాదం...చంద్రబాబు, పవన్ సమాధానం చెప్పాలన్న షర్మిల




వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల ఆందోళనకు షర్మిల మద్దతు

సీఓఏ గుర్తింపు లేకుండా అడ్మిషన్లపై యాజమాన్యాన్ని నిలదీత

గత వైసీపీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ

# రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం చంద్రబాబు సమీక్ష

- టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి: సీఎం చంద్రబాబు
- క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ
- పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు




అమరావతి: టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం నాడు ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు,నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.

## ఈ విషయంలో కేంద్రం నిస్సహాయ స్థితిలో ఉంది




జస్టిస్ యశ్వంత్ వర్మ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నామన్న ఉపరాష్ట్రపతి

మూడు దశాబ్దాల నాటి సుప్రీంకోర్టు తీర్పే ఇందుకు కారణమని వెల్లడి

జడ్జి అధికారిక నివాసంలో భారీగా నగదు దొరకడం ఘోరమైన నేరమని వ్యాఖ్య

న్యాయమూర్తులను కాపాడాలి కానీ, ఇలాంటి ఘటనలు ఆందోళనకరం అన్న ధన్‌ఖడ్

కేరళ పర్యటనలో భాగంగా న్యాయ విద్యార్థులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు




### టీడీపీలో కష్టపడేవారికే పదవులు.. రాజీపడే ప్రసక్తే లేదు: మంత్రి లోకేశ్

- ఈ నెలాఖరులోగా ఏఎంసీ, దేవాలయ కమిటీల నియామకం పూర్తి చేస్తామన్న మంత్రి
- గత పొరపాట్లు పునరావృతం కానివ్వం.. పార్టీలో సంస్కరణలు తెస్తామని వెల్లడి
- ప్రతి 4 నెలలకోసారి కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా ప్రత్యేక కార్యక్రమాలకు ప్రణాళిక
- త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఈ ఏడాదే నిరుద్యోగ భృతి ఇస్తామన్న లోకేశ్

## బ్రిక్స్ దేశాలకు ట్రంప్ 'టారిఫ్' హెచ్చరిక.. స్పందించిన చైనా

ఢిల్లీ: బ్రిక్స్ కూటమిలోని దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. అమెరికా వ్యతిరేక విధానాలను అనుసరించే ఏ దేశంపైనైనా సరే 10 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తామని, ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం బ్రెజిల్‌లో బ్రిక్స్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు జరుగుతున్న సమయంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సదస్సులో భారత ప్రధానమంత్రితో పాటు ఇతర సభ్య దేశాల నేతలు అమెరికా సుంకాల విధానాన్ని పరోక్షంగా ప్రస్తావించిన నేపథ్యంలో ట్రంప్ స్పందన వచ్చింది. ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలపై చైనా స్పందించింది. సుంకాల యుద్ధంలో ఎవరూ విజేతలుగా నిలవరని, తాము ఘర్షణను కోరుకోవడం లేదని పునరుద్ఘాటించింది. రక్షణాత్మక వాణిజ్య వైఖరి సరైంది కాదని చైనా పేర్కొంది. గతంలో అమెరికా-చైనాల మధ్య తీవ్రమైన వాణిజ్య యుద్ధం నడిచినప్పటికీ, ఆ తర్వాత కుదిరిన ఒప్పందంతో అది తాత్కాలికంగా సద్దుమణిగింది. కాగా, బ్రిక్స్ కూటమిపై ట్రంప్ ఇటీవల కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆడుకోవాలని చూస్తే, వాణిజ్యపరంగా వారిని దెబ్బతీస్తానని బెదిరించారు. "నా హెచ్చరికలతోనే బ్రిక్స్ ప్రతిపాదన బలహీనపడింది. ఒకవేళ వారు మాకు వ్యతిరేకంగా ముందుకెళితే 100 శాతం సుంకాలు వేస్తాను. అప్పుడు నా దగ్గరకే వచ్చి వేడుకుంటారు" అని ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలతో ప్రారంభమైన బ్రిక్స్ కూటమిలో ఇటీవల ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలు కూడా సభ్య దేశాలుగా చేరాయి.

## సీఎం చెప్పినా సరే కుదరదు పొమ్మన్న స్కూలు యాజమాన్యం

ఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లో ఏడో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని ఫీజు వివాదం రాజకీయ రంగు పులుముకుంది. ఐఏఎస్ అధికారి కావాలన్న తన కలను నెరవేర్చుకునేందుకు సాయం చేయాలని ఆ చిన్నారి చేసిన విజ్ఞప్తి, అధికార బీజేపీ, ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. వివరాల్లోకి వెళితే.. గోరఖ్‌పూర్‌లోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పంఖురి త్రిపాఠి ఏడో తరగతి చదువుతోంది. ఆమె తండ్రి రాజీవ్ కుమార్ త్రిపాఠి ఓ ప్రమాదంలో కాలికి తీవ్ర గాయం కావడంతో ఉద్యోగం మానేయాల్సి వచ్చింది. దీంతో కుటుంబం ఆర్థికంగా చితికిపోయింది. స్కూల్ ఫీజు సుమారు రూ.18,000 చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో పంఖురి తన తండ్రితో కలిసి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకుంది. ఆమె చదువుకు ఎలాంటి ఆటంకం రాదని సీఎం వారికి హామీ ఇచ్చారు. సీఎం హామీతో పాఠశాలకు వెళ్లిన తమతో యాజమాన్యం దురుసుగా ప్రవర్తించిందని పంఖురి ఆరోపించింది. ఫీజు మాఫీ చేసే నిబంధన ఏదీ లేదని, అందరికీ మాఫీ చేస్తే స్కూల్ నడపడం కష్టమని చెప్పారని ఆమె కన్నీళ్లు పెట్టుకుంది. "సీఎంపై నాకు పూర్తి నమ్మకం ఉంది. ఆయన నా కలను చనిపోనివ్వరు. కష్టపడి చదివి ఐఏఎస్ అవుతాను" అని పంఖురి ధీమా వ్యక్తం చేసింది. ఈ విషయంపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ స్పందించారు. బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ.. ఆ బాలిక చదువు ఆగిపోకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, అఖిలేశ్ సాయంపై పంఖురి తండ్రి స్పందిస్తూ.. తమకు యోగి ఆదిత్యనాథ్‌పైనే నమ్మకం ఉందని, ఆయనే తమ కుమార్తె చదువును చూసుకుంటారని తెలిపారు. ఈ వివాదంపై పాఠశాల యాజమాన్యం స్పందించేందుకు నిరాకరించింది.

## గాలి నుంచి మంచినీళ్లు.. అద్భుత పరికరాన్ని సృష్టించిన శాస్త్రవేత్తలు!

ఢిల్లీ: నీటి కోసం భూమిని తవ్వాల్సిన అవసరం లేదు. ఇకపై గాలి నుంచే స్వచ్ఛమైన తాగునీటిని సులభంగా పొందవచ్చు. అమెరికాలోని ప్రఖ్యాత మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) పరిశోధకులు ఈ అద్భుతమైన ఆవిష్కరణతో ముందుకొచ్చారు. ఎలాంటి విద్యుత్ సహాయం లేకుండా కేవలం గాలిలోని తేమను గ్రహించి నీటిగా మార్చే ఒక ప్రత్యేక విండో ప్యానెల్‌ను అభివృద్ధి చేశారు. ఈ పరికరం ద్వారా ప్రతిరోజూ దాదాపు 5 నుంచి 6 లీటర్ల స్వచ్ఛమైన మంచినీటిని ఉత్పత్తి చేయవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. కరువు కాటకాల సమయంలో నీటి కొరతను నివారించడానికి ఇదొక గొప్ప మార్గమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఎడారులు, నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో తాగునీటి సమస్యను తీర్చడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ టెక్నాలజీ పనిచేసే విధానం చాలా సులభమైంది. ఈ ప్యానెల్‌లో తేమను పీల్చుకునే హైగ్రోస్కోపిక్ లవణాలు, గ్లిసరాల్‌తో కూడిన ఒక ప్రత్యేక హైడ్రోజెల్ పొర ఉంటుంది. ఇది రాత్రి సమయాల్లో గాలిలోని తేమను పూర్తిగా పీల్చుకుంటుంది. పగలు సూర్యరశ్మి తగలగానే, ఆ వేడికి లోపల చిక్కుకున్న తేమ ఆవిరై, చల్లబడి స్వచ్ఛమైన నీటి బిందువులుగా మారుతుంది. విద్యుత్ గానీ, ఇతర యంత్ర పరికరాలు గానీ అవసరం లేకపోవడంతో దీనికి ఖర్చు చాలా తక్కువే అవుతుందని శాస్త్రవేత్తలు వివరించారు.

## దానం నాగేందర్ ఢిల్లీ పయనం.. మంత్రి పదవిపైనే గురి!

హైదరాబాద్: తెలంగాణలో కేబినెట్ విస్తరణపై చర్చ ఊపందుకున్న వేళ, కాంగ్రెస్ సీనియర్ నేత, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మంత్రి పదవిపై గట్టిగా దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆయన ఈరోజు ఢిల్లీకి పయనమయ్యారు. పార్టీ అధిష్టానాన్ని కలిసి కేబినెట్‌లో తనకు అవకాశం కల్పించాలని కోరనున్నట్లు సమాచారం. ఈ పర్యటన తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. ఢిల్లీ పర్యటనకు ముందు, ఈ ఉదయం గాంధీభవన్‌లో దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు. తనకు మంత్రి పదవి వస్తుందా? లేదా? అనేది పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను మాజీ మంత్రి కేటీఆర్ స్వీకరించాలని, దానిని వక్రీకరించడం సరికాదని హితవు పలికారు. ఈ సందర్భంగా దానం బీజేపీపై కూడా విమర్శలు గుప్పించారు. బీజేపీ నేతలు తమ అంతర్గత సమస్యలను ముందుగా పరిష్కరించుకుంటే మంచిదని సూచించారు. ఎందరో బీసీ నేతలు అధ్యక్ష పదవిని ఆశించినా, దానిని ఓసీ వర్గానికి కట్టబెట్టారని ఆరోపించారు. కేంద్రమంత్రి హోదాలో కిషన్ రెడ్డి, తాను గెలిచిన సికింద్రాబాద్‌కు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కేంద్రం ప్రకటించిన పసుపు బోర్డుకు కనీసం కార్యాలయం కూడా లేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్‌లో కొన్ని మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల మూడు పదవులను భర్తీ చేసిన అధిష్టానం, మిగిలిన వాటి భర్తీపై కసరత్తు చేస్తోంది. ఈసారి బీసీ, ఎస్సీ వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయా వర్గాల నేతలు కోరుతున్న నేపథ్యంలో, దానం ఢిల్లీ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని కాంగ్రెస్ శ్రేణులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

## అక్కడ ఏ ఒక్క ఇంటి జోలికి వెళ్లలేదు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్

మొదటి పేజి తరువాయి




దేశ-విదేశాల నుంచి అనేక మంది అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. రంగనాథ్ వెల్లడించిన అంశాల్లో కీలకమైనవి ఇలా... హైడ్రాకు 169 పోస్టులు శాంక్షన్ చేయగా ప్రస్తుతం 45 మంది సిబ్బందే ఉన్నారు. వీరికి అదనంగా రెండు వేల మంది ఔట్ సోర్సింగ్ వాళ్లు ఉన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ఫిర్యాదులు 20 వేల దాటాయి. ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం సిబ్బందిని పెంచడంపై దృష్టి పెట్టింది. రానున్న రోజుల్లో హైడ్రా ప్రభావం ప్రజల్లోకి బలంగా వెళుతుంది. ఇప్పటికే ప్రజలు మాపై నమ్మకం పెంచుకుంటున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి ఫిర్యాదుదారులు తెల్లవారుజాము నుంచే ఎదురుచూస్తుండటమే దీనికి నిదర్శనం. బాధితుల కోసం త్వరలోనే ప్రభుత్వం ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) విధానాన్ని అమలులోకి తీసుకురానుంది. నిజాంపేటలో దాదాపు కిలోమీటరు పరిధిలో రోడ్డు పక్కన ఇళ్లు వేసుకున్న కొందరు ఇంటి ముందు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. దీని వల్ల 30 అడుగుల రోడ్డు 10 నుంచి 15 అడుగులకు తగ్గిపోయింది. ఫలితంగా దాదాపు పది కాలనీలకు చెందిన వాళ్లు రాకపోకల కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చాలా కాలంగా ఆ కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. కోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయి. ఇవన్నీ పరిగణలోకి తీసుకుని వాటిని తొలగించాం. హైడ్రా ఏర్పాటైన తర్వాత ఏడాదిలో ప్రజలు మోసపోకుండా అవగాహన కల్పించగలిగాం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు, చెరువుల్లో భూములు ఉన్నట్లు అనుమానిస్తే వాళ్లు సరిచూసుకుంటున్నారు. కొనేవాళ్లు లేకపోతే అమ్మే వాళ్లు, ఆక్రమించే వాళ్లు తగ్గిపోతారు. కొన్నిసార్లు కిందిస్థాయి వాళ్లు చేసిన చిన్నచిన్న పొరపాట్లను భూతద్దంలో చూపిస్తూ వ్యవస్థ పైన బురదజల్లే ప్రయత్నాలు జరిగాయి. మూసీలో జరిగే కూల్చివేతల్నీ హైడ్రాకు ఆపాదించారు. నగరంలో నీళ్లు నిలిచే ప్రాంతాల్లో చెరువుల చుట్టూ ఉన్నవి ఎక్కువగా ఉంటున్నాయి. ఇన్‌లెట్ నాలాలు పూడ్చివేయడమే దీనికి కారణం. ఫలితంగా తీవ్రమైన ట్రాఫిక్ జామ్స్ ఏర్పడుతున్నాయి. సాంకేతికంగా నగరంలో ఉన్న అన్ని చెరువుల పరిస్థితుల్ని అధ్యయనం చేస్తున్నాం. ప్రతి దానికీ పరిష్కార మార్గాలు అన్వేషిస్తున్నాం. ఎన్నారైలు ఎవరైనా ఇక్కడ భూమిపై పెట్టుబడులు పెట్టాలని భావిస్తే హెచ్ఎండీఏ వెబ్‌సైట్ ద్వారా ఎఫ్‌టీఎల్, బఫర్‌లు ప్రస్తుతం తెలుసుకోవచ్చు. కొన్ని ప్రైవేట్ ఏజెన్సీలు ఈ అంశాలను సాధారణ భాషలో అందుబాటులోకి తీసుకువచ్చారు. హైడ్రా కూడా ఆయా చెరువుల ఎఫ్‌టీఎల్ నోటిఫికేషన్ కోసం ప్రయత్నిస్తోంది. దీనికోసం నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌తో కలిసి పని చేస్తున్నాం. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌ల్ని క్రోడీకరించి, శాటిలైట్ డేటాతో పాటు 2006 నాటి మ్యాప్‌లు సేకరించి '3డీ' మోడల్‌లో తయారు చేస్తున్నాం. ఇది 15 సెంటీమీటర్ల రిజల్యూషన్‌లో అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం నగరంలో ఆరు చెరువులను పునరుద్ధరించనున్నాం. వీటిలో ఉన్న ఏ ఒక్క ఇంటి జోలికి వెళ్లలేదు. వాణిజ్య అవసరాల కోసం ఏర్పాటు చేసిన షెడ్డులు మాత్రమే తొలగిస్తున్నాం. ఇటీవల సున్నం చెరువులోనూ అక్రమ బోర్ల పైనే చర్యలు తీసుకున్నాం. హైడ్రా ఏర్పాటుకు ముందు నాటి కట్టడాల్లో నివాసాల జోలికి వెళ్లం. ఇవి అనుమతి తీసుకుని కట్టినా.. అనుమతి తీసుకోకుండా కట్టినా వాటిని కూల్చం. ఇదే విషయాన్ని పదేపదే స్పష్టం చేస్తున్నాం. చెరువులకు గతంలో ఫెన్సింగ్స్ వేసినా కూలగొట్టి ఆక్రమించారు. ఈ నేపథ్యంలోనే ప్రజ ల్లో అవగాహన కల్పించడానికే ప్రాధాన్యం ఇస్తున్నాం. పార్కుల్లో ఆక్రమణలు తొలగించినప్పుడు ఫెన్సింగ్ వేసి, బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం.

# రియల్ టైమ్ గవర్నెన్స్ పై సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటి పేజి తరువాయి

ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ

వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్




ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్ధంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్థ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన

ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం-మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు

## ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్రమంత్రికి కీలక విజ్ఞప్తి!

మొదటి పేజి తరువాయి



అదేవిధంగా, జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లే క్రీడాకారులకు గతంలో రైలు ఛార్జీల్లో అందిస్తున్న రాయితీని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల దేశవ్యాప్తంగా ఎందరో క్రీడాకారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.

సీఎం రేవంత్ చేతుల మీదుగా వన మహోత్సవం ప్రారంభం

హైదరాబాద్: తెలంగాణలో పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'వన మహోత్సవం' కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 18.03 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో గల వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సీఎం రేవంత్ స్వయంగా మొక్కను నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మంత్రి కొండా సురేఖ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి బొటానికల్ గార్డెన్స్‌ను సందర్శించి, అక్కడ ఒక రుద్రాక్ష మొక్కను నాటారు. కార్యక్రమం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కూడా ఆయన ఆసక్తిగా తిలకించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది.

## ఉగ్రవాద బాధితులను, మద్దతుదారులను ఒకేలా చూడలేం బ్రిక్స్ వేదికగా పాక్‌పై మోదీ ఘాటు వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



ఉగ్రవాదానికి మద్దతిస్తున్న పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదం విషయంలో కొందరు తమ రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం మౌనంగా ఉండటాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ దాడి నేపథ్యంలో భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పీఓకేతో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను, సైనిక స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్ వైఖరిని ఎండగట్టారు. ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక ప్రభుత్వ విధానంగా మార్చుకుందని భారత్ ఎప్పటినుంచో ఆధారాలతో సహా ఆరోపిస్తున్న విషయాన్ని పరోక్షంగా గుర్తుచేశారు. పహల్గామ్ దాడిని ఖండించి, భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

పహల్గామ్ దాడిని ఖండించిన బ్రిక్స్

ఈ సదస్సు ముగింపు సందర్భంగా బ్రిక్స్ దేశాలు 'రియో డి జనీరో డిక్లరేషన్' పేరుతో ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. 2025 ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని ఈ ప్రకటన తీవ్రంగా ఖండించింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, దానికి ప్రేరణ ఏదైనా, ఎక్కడ, ఎప్పుడు, ఎవరు పాల్పడినా అది నేరమేనని, అన్యాయమని పునరుద్ఘాటించింది. సరిహద్దులు దాటి వచ్చే ఉగ్రవాదులను, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడాన్ని, వారికి సురక్షిత స్థావరాలు కల్పించడాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటామని బ్రిక్స్ దేశాలు ప్రకటించాయి. అయితే, ఈ సంయుక్త ప్రకటనలో పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. కాగా, 2017లో చైనాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి పాక్ ఉగ్రసంస్థల పేర్లను పేర్కొనడం గమనార్హం. ఇదిలా ఉండగా, 2026లో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది.

## మీడియాపై దాడులు చేస్తే ఖబడ్దార్: రామచందర్ రావు



హైదరాబాద్: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రతిపక్ష బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మీడియా సంస్థలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేయగా, అక్రమ కట్టడాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. మీడియా సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేస్తున్నాయని, ఇది అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించినా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. మీడియా సంస్థలకు ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏబీఎన్ కార్యాలయానికి భద్రత కల్పించాలని బీజేవైఎం కార్యకర్తలకు సూచించినట్లు తెలిపారు. ఇకపై మీడియాపై గానీ, సామాన్య ప్రజలపై గానీ దాడులు చేస్తే ఊరుకునేది లేదని, వారి అంతు చూస్తామని హెచ్చరించారు. "మీడియా సంస్థలపై దాడులు చేస్తే ఖబడ్దార్... టీ న్యూస్ సంగతి చూస్తాం" అని బీఆర్ఎస్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము వాక్ స్వాతంత్ర్యాన్ని గౌరవిస్తామని, తమపై తప్పుడు వార్తలు రాస్తే న్యాయపరంగానే ఎదుర్కొంటామని, దాడులు చేయబోమని స్పష్టం చేశారు. అదే సమయంలో, పాతబస్తీలోని సల్కం చెరువు భూమిలో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ నిర్మించిన అక్రమ కాలేజీ భవనంపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఆయన తప్పుపట్టారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని భవనాన్ని కూల్చలేమని ప్రభుత్వం చెప్పడంపై మండిపడ్డారు. అక్బరుద్దీన్‌కు ఒక న్యాయం, మూసీ పరీవాహక ప్రాంతాల్లోని పేదలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఆ అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని, లేకపోతే ప్రజల పక్షాన బీజేపీయే ఆ పని చేస్తుందని కాంగ్రెస్ సర్కారుకు అల్టిమేటం జారీ చేశారు.

## రంభపురి పీఠాధిపతి వ్యాఖ్యలు.... సీఎం పదవిపై మరోసారి స్పందించిన డీకే శివకుమార్

ఢిల్లీ: కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సంబంధించిన రాజకీయ చర్చల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు తనను ముఖ్యమంత్రిగా చూడాలని ఆశించడంలో తప్పులేదని ఆయన అన్నారు. అయితే, తామంతా పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. రంభపురి పీఠాధిపతి శ్రీ రాజదేశికేంద్ర శివాచార్య స్వామితో కలిసి డీకే శివకుమార్ ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి శివకుమార్ ఎంతో కృషి చేశారని, ఆయనకు ఉన్నత పదవి దక్కాల్సిందని అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలపై డీకే శివకుమార్ స్పందిస్తూ, ప్రజలకు, కార్యకర్తలకు, మఠాధిపతులకు వారి సొంత అభిప్రాయాలు ఉంటాయని, వాటిని తాను తప్పుపట్టనని అన్నారు. తామంతా కలిసికట్టుగా పార్టీని నిర్మించామని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండే క్రమశిక్షణ కలిగిన సైనికులమని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఇదే విషయాన్ని పలుమార్లు చెప్పారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్‌పై విశ్వాసంతో ప్రజలు అధికారం ఇచ్చారని, వారి అంచనాలకు తగ్గట్టుగా పనిచేస్తామని డీకే హామీ ఇచ్చారు. ఈ అంశంపై అనవసర చర్చలు వద్దని పార్టీ కార్యకర్తలకు, ప్రతిపక్షాలకు, మీడియాకు ఆయన హితవు పలికారు. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాత్రం ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని, ఇందులో ఎవరికీ ఎలాంటి సందేహం అవసరం లేదని ఇటీవలే స్పష్టం చేశారు.

## వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్సిటీ వివాదం... చంద్రబాబు, పవన్ సమాధానం చెప్పాలన్న షర్మిల

అమరావతి: వైఎస్సార్ కడప జిల్లాలోని ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, దీనికి గత వైసీపీ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని... దీనికి సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమాధానం చెప్పాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వర్సిటీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఆమె సోమవారం మద్దతు తెలిపి, వారి సమస్యలపై తీవ్రంగా స్పందించారు. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) నుంచి తప్పనిసరి అనుమతులు లేకుండా 2020లో విద్యార్థులను ఎలా చేర్చుకున్నారని ఆమె యూనివర్సిటీ యాజమాన్యాన్ని నిలదీశారు. "ఒక్కో విద్యార్థి సుమారు రూ.15 లక్షలు ఖర్చుపెట్టి ఐదేళ్ల కోర్సు పూర్తి చేయబోతున్నారు. ఈ సమయంలో వారి సర్టిఫికెట్లకు విలువ ఉంటుందో లేదో తెలియని పరిస్థితి నెలకొనడం అత్యంత బాధాకరం" అని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు మాజీ ముఖ్యమంత్రి జగన్, స్థానిక ఎంపీ అవినాశ్ రెడ్డి నిర్లక్ష్యమే కారణమని ఆమె ఆరోపించారు. "అధికారంలో ఉన్నప్పుడు సీఓఏ అనుమతుల కోసం వారెందుకు ప్రయత్నించలేదు? ఢిల్లీలోనే ఉండే సీఓఏతో ఎంపీ అవినాశ్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదు?" అని ఆమె ప్రశ్నించారు. అదే సమయంలో, గత ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై ఉందని షర్మిల స్పష్టం చేశారు. "కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. అయినా ఈ చిన్న విషయాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదు? విద్యార్థుల సర్టిఫికెట్లకు విలువ లేకపోతే వారి భవిష్యత్తు ఏమిటి? అని నిలదీశారు. విద్యార్థుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆమె తెలిపారు.

## టీడీపీలో కష్టపడేవారికే పదవులు.. రాజీపడే ప్రసక్తే లేదు: మంత్రి లోకేశ్

అమరావతి: టీడీపీలో ఇకపై కష్టపడి పనిచేసే వారికే పదవులు దక్కుతాయని, ఈ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి గౌరవించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన అన్నారు. నెల్లూరులోని అనిల్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ పాల్గొని కీలక ప్రసంగించారు. గతంలో జరిగిన పొరపాట్లను పునరావృతం చేయబోమని, పార్టీలో ఏమైనా తప్పులు జరిగితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామని లోకేశ్ తెలిపారు. కార్యకర్తల అభీష్టం మేరకు ఈ నెలాఖరులోగా నామినేటెడ్ పదవులైన వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ), దేవాలయ కమిటీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు, ప్రతి నాలుగు నెలలకోసారి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లేలా సరికొత్త కార్యక్రమాలను రూపొందిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై లోకేశ్ విమర్శలు గుప్పించారు. "సొంత కార్యకర్తలను కారు కింద తొక్కేసిన నేత జగన్. కనీసం వారిని పరామర్శించేందుకు కూడా వెళ్లలేదు. కానీ కందుకూరు దుర్ఘటన జరిగినప్పుడు చంద్రబాబు ప్రతి ఇంటికీ వెళ్లి క్షమాపణ చెప్పారు. మనకి, వాళ్లకి ఇదే తేడా" అని లోకేశ్ పేర్కొన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే ఆలోచించి, ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన కేడర్‌కు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఈ ఏడాదిలోనే నిరుద్యోగ భృతి అందిస్తామని ప్రకటించారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులను భర్తీ చేస్తున్నామని, మిగిలిన ఉద్యోగాలను కూడా పద్ధతి ప్రకారం భర్తీ చేస్తామని లోకేశ్ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగూరు నారాయణ, ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, పలువురు ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఈ విషయంలో కేంద్రం నిస్సహాయ స్థితిలో ఉంది

ఢిల్లీ: జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో భారీగా నగదు దొరికిన కేసులో ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా న్యాయవ్యవస్థ అనుమతి లేకుండా న్యాయమూర్తిపై కేసు నమోదు చేయడానికి వీల్లేకుండా పోయిందని ఆయన అన్నారు. సోమవారం కేరళ పర్యటనలో భాగంగా కొచ్చిలోని నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్ విద్యార్థులు, అధ్యాపకులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జస్టిస్ వర్మ కేసును ప్రస్తావిస్తూ, ఓ హైకోర్టు న్యాయమూర్తి అధికారిక నివాసంలో అంత పెద్ద మొత్తంలో నగదు దొరకడం 'ఘోరమైన నేరం' అని అభివర్ణించారు. "ఆ డబ్బు ఎక్కడిది? దాని మూలాలేంటి? ఒక న్యాయమూర్తి ఇంటికి అది ఎలా చేరింది?" అని ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ ఘటనలో పలు చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని, దీనిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. "కేంద్ర ప్రభుత్వం చేతులు కట్టేసినట్లుగా ఉంది. 90వ దశకంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పు కారణంగా మేం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేకపోతున్నాం. నేను న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని, న్యాయమూర్తుల రక్షణను గట్టిగా సమర్థిస్తాను. అనవసరమైన వ్యాజ్యాల నుంచి వారిని కాపాడాలి. కానీ ఇలాంటి తీవ్రమైన ఘటనలు జరిగినప్పుడు మౌనంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది," అని ధన్‌ఖడ్ అన్నారు. మార్చి 14, 15 తేదీల మధ్య రాత్రి న్యాయవ్యవస్థకు ఒక చీకటి రాత్రి అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో జస్టిస్ వర్మ ఢిల్లీ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు, బయట ఉన్న ఓ గదిలో కాలిపోయిన నోట్ల కట్టల సంచులు బయటపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ విచారణ జరుపుతోంది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు గతంలోనే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు సూచించారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

### ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోందని ఆరోపణ

### కేసీఆర్ నాట్ల మధ్య.. రేవంత్ ఓట్ల మధ్య రైతుబంధు ఇస్తున్నారని వ్యాఖ్య

### గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని వెల్లడి

### ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శ



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేవలం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఇప్పుడు రైతుబంధు నిధులను విడుదల చేస్తోందని ఆయన ఆరోపించారు. సోమవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన గత బీఆర్ఎస్ పాలనను ప్రస్తుత ప్రభుత్వంతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ రైతుల అవసరాలు గుర్తించి నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు, ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తోంది" అని ఆయన ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్ల పాలన కుంటుపడిందని ఆయన ఆరోపించారు.

## పని గంటల పెంపు జీవో ఇవ్వడం అమానుషం

**జీవో 282ను రద్దు చేయాలి :మడుపల్లి గోపాలరావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి**



రాథోడ్, మధిర, **(నేటి శుభోదయ):** జులై 07 :: కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన పనిగంటల పెంపు జీవో-282ను వెంటనే రద్దు చేయాలని. డిమాండ్ చేస్తూ మధిర భగత్ సింగ్ సెంటర్ నందు జీవో కాపీలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ పనిగంటలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీవోలు కొనసాగించే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలు పెంచడం కోసం కార్మికుల శ్రమను దోపిడీ చేయడం కోసం పని గంటల పెంపు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. కార్మికులకు నష్టం చేసే ఈ జీవోను తక్షణం రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మందా సైదులు, పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామ నర్సయ్య పార్టీ పట్టణ కార్యదర్శి పడకంటి మురళి తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావు నాయుడు శ్రీరాములు గవరరాజు ధనలక్ష్మి పెంటి వెంకట్రావు పుచ్చకాయల కిషోర్ అప్పన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లలను చదివించాలి-రాజశేఖర్ మాదిగ

**సామాజిక న్యాయ సాధకుడు మంద కృష్ణ మాదిగ-మాజీ సాల్మన్**



రాథోడ్,బోనకల్,**(నేటి శుభోదయ):** జులై 07 : : నేడు అన్ని రంగాలలో సంక్షేమ పథకాలు అందరికీ సక్రమంగా అందుతున్నాయంటే కేవలం మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామశాఖ అధ్యక్షుడు తోటపల్లి రాజశేఖర్ మాదిగ అన్నారు, మంద కృష్ణ మాదిగ జన్మదినోత్సవంతో పాటు 31 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాట స్ఫూర్తిని జ్ఞాపకం చేసుకుంటూ కలకోట బస్టాండ్ లో సోమవారం ఉదయం గ్రామ పెద్దలతో కలిసి ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సమన్యాయం కోసం సుదీర్ఘ కాలం శాంతియుతంగా అలుపెరగని పోరాటం చేసిన సమన్యాయ ఉద్యమ పోరాట నాయకుడు మందకృష్ణ మాదిగ అని ఆయన అన్నారు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో సామాజిక న్యాయం కోసం జరిగిన సుదీర్ఘ రిజర్వేషన్ పోరాట ఉద్యమానికి సంఘీభావం తెలిపిన వివిధ సామాజిక వర్గాల నుంచి ఏడుగురు సభ్యులను నాయకులు ఘనంగా సన్మానించారు,



సీనియర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు తోటపల్లి సాల్మన్ (అలియాస్ మాజీ) మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆశయానికి అనుగుణంగా రిజర్వేషన్ ఫలాలను పొందాలంటే గ్రామస్థాయిలో తల్లిదండ్రులు వారి పిల్లలను కష్టపడి చదివించాలని, తద్వారా మాత్రమే విద్యా ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి చెందతారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తోటపల్లి శ్రీనివాసరావు, బరుగుల వెంకటేశ్వరరావు,యంగల సుందర రావు,తోటపల్లి కోటయ్య,యంగల కనకయ్య,తోటపల్లి దావీదు, యంగల ముక్కంటి, మోదుగు పేతురు, షేక్ అబ్బాస్, చావా రామయ్య, కొత్తగుండ్ల పురుషోత్తం, ఇటికాల నాగభూషణం,అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు బరుగుల వెంకమ్మ, యంగల లింగయ్య,యంగల వెంకయ్య, యంగల బాలయ్య, తోటపల్లి కృష్ణ,యంగల విలియం కేరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హరితహారం ప్రారంభానికి విచ్చేయగా ఆహ్వానించిన మైలార్ దేవ్ పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షుడు నత్తి ధనంజయ్



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై8(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రదేశం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా సోమవారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీనియర్ నాయకులు నత్తి ధనుంజయ్ ముఖ్యమంత్రి కి స్వాగతం పలికారు. ధనుంజయ్ మొదటి నుంచి కడుగట్టిన కాంగ్రెస్ నేతగా గత కొన్ని నీళ్లుగా పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు పూర్త అయినా నేపథ్యంలో ధనుంజయ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి హరితహారం నిర్వహించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి కి ధనుంజయ్ ప్రత్యేకంగా బకెట్ అందజేసి శాలవాత సత్కరించి ఆహ్వానించారు.

## ముంపుపేరుతో సబ్సిడీ విత్తనాలు, అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వాలి...

**18 ఏళ్లునిండిన యువతి,యువకుల ఆర్-ఆర్ మరియు పునరావాస పరిస్థితి ఏంటి....**

**పునరావాస కాలనీలు ఎప్పటికీ పూర్తి చేస్తారు... -సి.పి.ఏం,పార్టీ...**



వి.ఆర్.పురం,జూలై07(నేటిశుభోదయ ప్రతినిధి) 18ఏళ్లునిండినయువతీ యువకులకు, ఆర్-ఆర్ పునరావాసం, కల్పించాలని, సి.పి.ఏం, పార్టీఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంముందుఆదివాసి గిరిజన సంఘంఆధ్వర్యంలో ధర్నాకార్యక్రమం జరిగింది. ముంపు తో సంబంధం లేకుండాసబ్సిడీ విత్తనాలు! ఎరువులు ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ పథకం, వర్తింపచేయాలని కటాఫ్ డేట్ తో సంబంధం



లేకుండా 18 సంవత్సరాలు నిండినటువంటి యువతి యువకులకు ఆర్-ఆర్ ప్యాకేజీ మరియు పునరావాసం కల్పించాలని, రేఖపల్లి,అన్నవరం, ఉమ్మడివరం, గుర్రంపేట,నూతిగూడెం ,చిన్నమట్టపల్లి, సున్నం వారిగూడెం,మొద్దులగూడెం, జల్లివారిగూడెం, రెడ్డి గుంపు గ్రామాలను ముంపు జాబితాలో చేర్చి సర్వే చేయాలని స్థానిక తహసీల్దారును కోరడం జరిగింది.




41.15కాంటూరుపరిధిలోని గ్రామాలకు కేటాయించినటువంటి పునరావాస కాలనీలు భైరవపట్నం, కన్నాయిగూడెం, రాంగోపాల్ పురం,తాడువాయి, విస్సాపురం,రామన్న గూడెం,కాలనీలలో ఇంకా అన్నిసౌకర్యాలు కల్పించలేదని,రోడ్లు,డ్రైనేజీ,మంచి నీటితో పాటు మిగిలిపోయిన ఇళ్లను నిర్మించవలసి ఉందని ప్రభుత్వం వెంటనేచర్యతీసుకుని




అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తాసిల్దార్కుమెమోరాండంఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,జిల్లా కమిటీసభ్యులుసోయంచినబాబు, ఎం.పి.పి,కారం లక్ష్మి, ఏం.పి.టి.సి, పూనం ప్రదీప్ కుమార్,కారం సుందరయ్య, మండల కమిటీ సభ్యులు పో డియం శ్రీరామమూర్తి , తోడం రాజు,వడ్లది. రమేష్,గుండుపూడి లక్ష్మణరావు,కమ్మసిచ్చు సత్యనారాయణ,పులి బుజ్జి,కారం సత్తిబాబు,సీరపు తాతబాబు,గొర్రె రాజు,పీసా నాయకులు వేటకాని సూరిబాబు,సారా. పాండురాజు, కారం.రాముడు,పోవడం అనిల్, గొంది దారయ్య,ఖాదర్,వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి రైతులు యువతీ యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్తారంలో ఘనంగా 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ముత్తారం**(నేటి శుభోదయ):** జూలై -07: ముత్తారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కాసిపేట మధునయ్య ఆధ్వర్యంలో 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ 19 మందితో ప్రారంభించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అంచలంచెలుగా ఎదిగి అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మేదరి శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుముల వంశీ, గ్రామ ఉపాధ్యక్షులు ఇనుముల రవీందర్, యూత్ అధ్యక్షులు రామిండ్ల శ్రీశైలం, ఇనుముల శ్రీనివాస్, ఇనుముల పోచం, ఇనుముల పవన్, ఇనుముల మధునమ్మ,మేదరి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పారిశుధ్య పనులు నిరంతరం చేయాలి

ఎంపీడీవో పి. శశికళ



మంథని రూరల్, జూలై - 07 (నేటి శుభోదయ) : మంథని మండలం లోని సిరిపురం గ్రామపంచాయితిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.శశికల తనిఖీ లో భాగంగా పారిశుధ్య పనులను పరిశీలించి, గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదు అని హెచ్చరించడం జరిగింది. వర్షాకాల దృష్ట్యా సీజనల్ వ్యాదుల ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం సక్రమంగా చేయవలెనని గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బందికి ఆదేశించడమైనది. గ్రామంలో నిరంతరం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ జరిపి శేగ్రిగేషన్ షెడ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలని మరియు ప్లాస్టిక్ కలెక్షన్ సంబందిత ఫర్మ్ కి సెల్లింగ్ చేసిన వచ్చిన రూపాయలను చాలాన్ ద్వారా గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయవలసినదిగా పంచాయతీ కార్యదర్శి, మల్టిపర్పస్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేయడమైనది. నర్సరీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయుట మరియు నీటి ఎద్దడి లేకుండా చూడవలసిందిగా ఆదేశించారు. సిరిపురం గ్రామ పంచాయతీ సమీపంలోని మంచి నీటి వాటర్ ట్యాంకును పరిశీలించి, ట్యాంకును ఎప్పటికప్పుడూ శుభ్రపరచి క్లోరినేషన్ చేయవలసినదిగా పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించడమైనది. గ్రామ పంచాయతీ రికార్డులను మరియు ఉపాధి హామికి సంబందించిన 7 రిజిష్టరులను పరిశీలించి ఎప్పటికప్పుడు రికార్డులను అప్ డేట్ చేయవలసినదిగా సూచించడం జరిగింది, గ్రామ పంచాయతీ ఆవరణలోని మరుగుదొడ్లను పరిశీలించి వైట్ వాష్ వేయవలసినదిగా తగు సూచనలు చేయడం జరిగింది మరియు వనమహోత్సవం లో బాగంగా మొక్కలు నాటవలసినదిగా ఆదేశించడం జరిగింది. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి బి.నరేష్ గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఆచార్య జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో ఘనంగా వన మహోత్సవం

హాజరై మొక్కలు నాటిన ముఖ్యమంత్రి.





రాజేంద్రనగర్ ప్రతినిధి. జులై 7(నేటి శుభోదయం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం సోమవారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగాహాజరయ్యారు రాజేంద్రనగర్ లోని ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు టి, ప్రకాష్ గౌడ్, అటవీశా, దేవాదాయ శాఖ, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ చీఫ్ రేప్ పట్నం మహేందర్ రెడ్డిలతో కలిసి ముఖ్యమంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముకట్ట మొక్కలు నాటిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల సకాలంలో వర్షాలు కొర్రడమే కాకుండా మనకు అవసరమైన ఆరోగ్యం ఆహ్లాదాన్ని పంచేందుకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు.



ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో మొక్కలు నాటాన్ని పరిస్థితుల్లో సకాలంలో వర్షాలు పడక రైతన్నలు ప్రజలు ముఖ్యంగా మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నేను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఒక్కొక్కరికి రెండేసి మొక్కలు నాటే విధంగా ప్రతిజ్ఞతో ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా మనమే చేపట్టాలని ఆయన ప్రజాప్రతినిధులకు ప్రజలకు సూచించారు.



నాటిన ప్రతి మొక్క భవిష్యత్తులో భారీ వృక్షాలుగా మారాలని ఆయన ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవంలో భాగంగా మొదటిసారి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభించడం జరుగుతుందని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర అంతట మనోజ్ మహోత్సవ కార్యక్రమాన్ని చేపడతామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, అడవుల పెంపకం ఆవశ్యకతపై ప్రసంగించారు. భవిష్యత్ తరాల కోసం పచ్చదనాన్ని పెంపొందించాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వీసీ అల్దాస్ జానయ్య, అధికారులు, విద్యార్థులు, అటవీ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## మెదక్ ఎంపీ శ్రీ రఘునందన్ రావు ని పరామర్శించిన అందెల



మహేశ్వరం ప్రతినిధి.జులై7(నేటి శుభోదయ): ఇటీవల కాలి శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, మాజీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు గంగాపురం అమరేందర్ రెడ్డి, జిల్లా దిశ కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్, తదితరులు ఎంపీ ని పరామర్శించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పూలకే అందజేసి స్వాగతం పలికిన గడ్డం శేఖర్ యాదవ్



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై7(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన వన మహోత్సవములో భాగంగా విచ్చేసిన రేవంత్ రెడ్డికి శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ కుల బక్రీద్ అందజేసి ముఖ్యమంత్రి కి స్వాగతం పలికారు. వన మహోత్సవం ఏర్పాట్లలో భాగంగా ఆదివారం నుంచే వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ఆయన పార్టీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. అనుకున్నట్టుగానే వన మహోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎంకు ఆయన స్వయాన బొక్కేను అందజేసి సుస్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు కార్యకర్తలకు నేతలకు అభిమానులకు గడ్డం శేఖర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు. మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం కావడంతో ఆయన అర్షం వ్యక్తం చేశారు.

## అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టారాదు

**డివిజనల్ పంచాయతీ అధికారి కే. సతీష్ కుమార్**



మంథని, రూరల్ జూలై-07 (నేటిశుభోదయ) : మంథని మండలంలోని సిరిపురం గ్రామ పంచాయతీని సోమవారం మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కే. సతీష్ కుమార్ తనిఖీ లో భాగంగా గ్రామ పంచాయతీ రికార్డులను, పారిశుద్ధ్య పనులను పరిశీలించి, గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదు అని హెచ్చరించడం జరిగింది. వర్షాకాల దృష్ట్యా సీషనల్ వ్యాదుల ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం సక్రమంగా చేయవలెనని గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బందికి ఆదేశించనైనది. గ్రామంలో నిరంతరం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ జరిపి శేగ్రిగేషన్ షెడ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి మరియు మల్టిపర్పస్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేసినారు. వైకుంఠధామం మరియు నర్సరీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయుట మరియు నీటి ఎద్దడి లేకుండా చూడవలసిందిగా ఆదేశించారు. సిరిపురం పంచాయతీ సమీపంలోని మంచి నీటి వాటర్ ట్యాంకును పరిశీలించి, ట్యాంకును ఎప్పటికప్పుడూ శుభ్రపరచి క్లోరినేషన్ చేయవలసినదిగా పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించనైనది. గ్రామ పంచాయతీ ఆవరణలోని కమ్యూనిటీ టాయిలెట్ పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. గ్రామ పంచాయతీలో నిల్వ చేసిన ప్లాస్టిక్ను వెంటనే అమ్మి వేసి అట్టి రుక్కాము ను గ్రామ పంచాయతీ నీదికి జమ చేయవలసినదిగ ఆదేశించానైనాది. తదుపరి గ్రామ పంచాయతీలో తయారు చేసిన సేంద్రియ ఏరువును గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలకు గ్రామ పంచాయతీ సిబ్బందితో వేయించానైనది.సోమవారం గ్రామ పంచాయతీలో అన్ని వాడాలలో ఫాగ్గింగ్ తప్పక చేయించవలసినదిగా ఆదేశించారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి బి. నరేష్ గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ ఏమ్మెల్సీ నరఫరాజు రామచంద్ర రావుకి నేతల శుభాకాంక్షలు





శంషాబాద్ ప్రతినిధి.జులై7(నేటి శుభోదయ): భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర రథసారథిగా నూతనంగా ఎంపికైన మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు బిజెపి రాష్ట్ర స్థాయి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియపరిచారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ శారథ్యంలో వారి స్వగృహం తర్నాక నందు వారిని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం తెలంగాణ బిజెపి అధ్యక్షునిగా రామచంద్ర రావుని ఎన్నిక చేసి న్యాయం జరిగించారని రాష్ట్ర అధ్యక్షునిగా రామచంద్ర రావు తమదైన శైలిలో రా పార్టీని బలోపేతం చేస్తారని బొక్క వేణుగోపాల్ ఆశ భవాని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి శంషాబాద్ మండల ఉపాధ్యక్షులు బూరుకుంటా సంజీవ,చెంగాలీ సాయికృష్ణ, బూరుకుంటా నాగేష్, కుమ్మరి భాస్కర్, బూరుకుంటా భాస్కర్, లింగం నవీన్, అనిల్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 282ను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్**



మంథని, జూలై -07 (నేటిశుభోదయ) : సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మంథనిలో ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 282 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ.... కార్మికులు మే డే స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాల స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం 10 గంటల పని దినాన్ని అమలు చేయాలని జీవో నెంబర్ 282ను తీసుకువచ్చిందని ఇది చాలా అన్యాయమని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తున్న నరేంద్ర మోడీ విధానాలలో కాంగ్రెస్ ప్రభుత్వం భాగస్వామ్యం కావద్దని అన్నారు. 10 గంటల పని దినాలను తీసుకువచ్చి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జీవోను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య,మల్లేష్, రాజేష్,జంపయ్య భాగ్య, పోసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ పోటీలకు ఎంపికైన 73 సం" క్రీడాకారునికి శిక్షణ ఇస్తున్న కోచ్ జి.వి.రామిరెడ్డి

### జిల్లా పవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, జూలై 07, (నేటి శుభోదయ): భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన డివి శంకర్రావు మరియు మహంతి వెంకట కృష్ణాజి ఆగస్టు నెలలో 2 నుంచి 7 వరకు కేరళలో జరిగే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనారు. డివి శంకర్రావు స్టేట్ బ్యాంకులో ఆఫీసర్ గా ఉద్యోగం చేస్తుండగా 2012లో గుండెకు బైపాస్ సర్జరీ జరిగింది. 2013లో 61వ ఏట రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత గ్రౌండ్ కి వెళ్లి వాకింగ్ చేస్తూ, ఆసనాలు వేస్తూ ఉండేవాడు. 2025 ఫిబ్రవరి నెలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో జాయిన్ అవ్వడం జరిగింది. పవర్ లిఫ్టింగ్ లో జిల్లా స్థాయి లో బంగారు పతకం సాధించి మే నెలలో హైదరాబాదు లో రాష్ట్రస్థాయిలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించడం జరిగింది ఆరు నెలల అనతి కాలంలోనే కేరళలో ఆగస్టు 2 నుంచి 7 వరకు జరిగే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక ఇవ్వడం జరిగింది. ఈ ఎంపికైన క్రీడాకారునికి ఉదయం 2 గంటల పాటు శిక్షణా మరియు సాయంత్రం 2 గంటల పాటు శిక్షణ భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి ఆధ్వర్యంలో మరియు హెల్త్ కు సంబంధించిన మరియు డైట్ ప్లాన్ కు సంబంధించిన అన్ని సలహాలు సూచనలు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మరియు తనకు కోచింగ్ కు సపోర్టుగా శోభన్ నాయక్, మరియు మహంతి వెంకటకృష్ణాజి లను ఇంకా తనకు సపోర్ట్ చేస్తున్న వాకర్స్ అందరికీ కూడా ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## భద్రాచలం వాసికి దక్కిన ఆరుదైన గౌరవం..

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రధానం..

### వరంగల్ కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవంలో శ్రీమతి మంజులకి అంధజేత..

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడగం శ్రీనివాస్ సతీమణికి ఆంగ్ల విభాగంలో డాక్టరేట్...

### డాక్టరేట్ పొందిన శ్రీమతి బుడగం మంజుల దేవికి పలువురి అభినందనలు..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, జూలై 07, (నేటి శుభోదయ): మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం పట్టణాని కి చెందిన మహిళ కి అరుధైన గౌరవం దక్కింది.టీపీసీసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ సతీమణి బుడగం మంజులా దేవికి ఇటీవల. "సాహిత అకాడమీ అవార్డు విన్నింగ్ నోవెల్స్ ఎతిమెటిక్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ ఇంగ్లీష్ నొవెల్స్" అనే అంశంపై లోతైన పరిశోధన పూర్తిచేసి పరిశోధన తీతీస్ సమర్పించిన ఆంగ్ల విభాగ పరిశోధకురాలుగా గుర్తింపు పొందినందుకుగాను కాకతీయ విశ్వ విద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నరసింహచారి డాక్టోరేట్ ప్రధానం చేసిన విషయం విధితమే. ఐతే ఈరోజు వరంగల్ కాకతీయ యూనివర్సిటీ లో జరిగిన 23వ స్నాతకోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా శ్రీమతి బుడగం మంజులకి డాక్టరేట్ పిహెచ్‌డి ని అందజేశారు.. పురస్కార గ్రహీత బుడగం మంజుల దేవి ఏజెన్సీ ప్రాంతం భద్రాచలం పట్టనానికి చెందిన ప్రముఖులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుడగం శ్రీనివాస్ సతీమణిగా అందరికి సుపరిచితురాలు.



## జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

### భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి




(నేటి శుభోదయ) పెద్దపల్లి :-07 జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పు చేస్తున్న నిర్ణయానికి వ్యతిరేకిస్తూ కలిసికట్టుగా సమ్మెలో పాల్గొనాలన్నారు.1996 చట్టం పూర్తి స్థాయిలో అమలు చేయాలని, కార్మిక సంఘాల నాయకులతో వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ వేయాలని, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని,వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను కార్మిక సంక్షేమం కోసం వినియోగించాలని, కార్మిక చట్టబద్ధ హక్కుల అమలుకై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే షరీఫ్, కుసుమ సురేష్, వెంగలి రాములు, జంగిలి తిరుపతి, సంతోష్, రమేష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 19 న డిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా

### రైతన్నకు అన్యాయం జరుగుతే సహించేది లేదు : నల్లమల వెంకటేశ్వరరావు




కర్ణాటక, నేటి శుభోదయ ::: బెంగళూరు నగరం గాంధీ కృషి విజ్ఞాన్ కేంద్రం సువర్ణ రైతు భవన్ లో జులై 6,7 తేదీ లలో సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్)జాతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. కర్ణాటక రాష్ట్ర రైతు నాయకులు కుర్బా శాంతకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో రైతు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరను ప్రకటించి మద్దతు ధరకు చట్టభద్రత కల్పించాలని ప్రధానమైన డిమాండ్ తో దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో 3 ఏళ్ల గా కొనసాగుతున్న రైతు ఉద్యమం లో భాగంగా 132 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టిన జగ్జీత్ సింగ్ దల్లెవాల తో పాటుగా హర్యానా నుండి అభిమన్యు, పంజాబ్ నుండి బల్దేవ్ సింగ్ శీర్షా, ఉత్తర్ ప్రదేశ్ నుండి హర్పాల్ సింగ్ చౌదరి, రాజస్థాన్ నుండి సందీప్ సింగ్ , తెలంగాణ నుండి నల్లమల వెంకటేశ్వర రావు, తమిళనాడు నుండి పాండ్యన్ , కర్ణాటక నుండి శాంత కుమార్, కేరళ నుండి బిజు తదితరులు పాల్గొన్నారు. ఢిల్లీ సరిహద్దు లో జరుగుతున్న రైతాంగ పోరాటాన్ని అణిచి వేయడానికి మోడీ చేసిన అన్ని దుష్ట ప్రయత్నాల విఫలం అయిన తరువాత చివరగా చర్చల పేరుతో అనేక మార్లు రైతు ఉద్యమ నాయకులను పిలిచి వారిని అరెస్టు చేసి జైలుకు పంపి రైతులను ధర్నా కేంద్రాల నుండి బలవంతంగా బయటికి పంపిన మోదీ మోసపూరిత విధానాలను నిరసిస్తూ ఆగస్ట్ 19 వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా కిసాన్ పంచాయత్ ను నిర్వహించాలని సమావేశం పిలుపునిచ్చింది సమావేశ అనం తరం సాయంత్రం గాంధీ భవన్ లో కర్ణాటక రైతుల భారీ బహిరంగ సదస్సు జరిగిందని సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.




# పార్టీ అభివృద్ధికి, ప్రభుత్వానికి సహకరించే వారికి పెద్దపీట వేస్తాం

### ప్రభుత్వాన్ని, టిడిపిని విమర్శించే అసమ్మతి వాదుల నోటికి తాళాలు వేస్తాం

### వైసిపి తప్పుడు ప్రచారాలను ఖండించండి

### ఆలోచన లేకుండా అసమ్మతి గళం వినిపిస్తే సహించేది లేదు

### సమస్య ఏమున్నా మండల పార్టీ కార్యాలయంలో చర్చించండి

### డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి (కనిగిరి శాసనసభ్యులు)



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు) :





కూటమి ప్రభుత్వం హామీల అమలులో కొంత సమయం తీసుకున్న సరే ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలోని వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డు పరిధిలో వార్డు ఇన్చార్జులు, గృహ సారథులు, నాయకులు ఇంటింటికి పర్యటించి గడచిన సంవత్సరకాలంలో జరిగిన అభివృద్ధిని సంక్షేమాన్ని వారికి వివరించడం, వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయో తెలుసుకోవడం చేయాలని ఆయన సూచించారు. సుపరిపాలనలో తొలి అడుగు



కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 278 బూత్ పరిధిలో డాక్టర్ ఉగ్ర ఇంటింటికి వెళ్లి జరిగిన అభివృద్ధిని పాంప్లెట్ రూపంలో వారికి వివరించి, జరగబోవు అభివృద్ధిని వారికి ముందుగా తెలియజేయడం జరిగింది. మీకేమైనా సమస్యలు ఉంటే తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలపాలని, స్థానిక భూత్ ఇన్చార్జిలకు గృహ సారధలకు తెలియజేయాలని ఆయన సూచించారు.

#### అసమ్మతి గళం వినిపిస్తే సహించేది లేదు

మీ సొంత పనుల కోసం, సొంత వ్యవహారాల కోసం పార్టీని, నాయకత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదని డాక్టర్ ఉగ్ర గట్టిగా హెచ్చరించారు. పార్టీ పేరు చెప్పుకొని మంచి పనులు చేయండి, మంచి నాయకులుగా ఎదగండి అంతేగాని మీ మీ స్వలాభాల కోసం పార్టీని కించపరిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

#### పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేస్తుంటే నాయకులుగా మీరే ఎదుగుతారు

మీ మీ పరిధిలో ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు గాని, ఇతరత్రా సచివాలయాల అవసరాలు తీర్చుతూ ముందుకు సాగుతుంటే భవిష్యత్తు నాయకులు గా మీరే ఎదుగుతారని డాక్టర్ ఉగ్ర తెలిపారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రతిపక్షానికి చులకనైతే మీ స్థానం ఎలా ఉంటుందో మీరే ఆలోచించుకోండి అని అన్నారు. పార్టీకి మచ్చ తెచ్చే విధంగా ఎవరు ప్రవర్తించిన, బజార్ల



వెంట ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన తగిన మూల్యం చెల్లించుకోవడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ప్రతి సంక్షేమ పథకాన్ని అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఒకదాని వెంట ఒకటి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. వైసిపి వాళ్లు ఎవరైనా విమర్శిస్తే మనం చేసిన అభివృద్ధి మనం ఇస్తున్న సంక్షేమ పథకాలను వారికి తెలియపరచండి. తల్లికి వందనం ఒకరు ఇద్దరు ముగ్గరు ఎంతమంది బిడ్డలు ఉన్నా అందించి రాష్ట్ర చరిత్రలో కూటమి ప్రభుత్వం నిలిచిపోయిందని ఆయన అన్నారు.

#### ప్రభుత్వానికి అధిష్టానానికి మంచి సూచనలు సలహాలు ఇవ్వండి

ప్రభుత్వ పనితీరును, సంక్షేమ పథకాల అమలుతీరు లో ఏమైనా లోటుపాట్లు ఉంటే ప్రభుత్వానికి,అధికారులకు, తనకు మంచి సలహాలు ఇవ్వచ్చని డాక్టర్ ఉగ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, చుంచు కొండయ్య, యాదవ సంజీవ ప్రసాద్ రెడ్డి, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, పందిటి హరీష్, షేక్ గౌస్ బాషా, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, ఎన్ సాంబయ్య, ఆర్ఆర్ రఫీ, మోరబోయిన నరసింహారావు, పాలపర్తి రమణయ్య, అంచూరి వెంకట్ రెడ్డి, మెడబలిమి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

## బాబోయ్ నేతాజీనగర్, శ్రీరామ్ కాలనీ, బుద్వేల్ రైల్వే స్టేషన్ ప్రాంతాలు కంపు కంపు

### . దుర్గంధం మధ్య నిత్యం కాలం వెళ్లదీత.

### పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు.

### అంటురోగాల బారిన స్థానిక కాలనీలా బస్తీ వాసులు.

రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై7(నేటి శుభోదయ)ం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో గల నేతాజీ నగర్, బుద్వేల్ రైల్వే స్టేషన్, శ్రీరామ్ కాలనీ, బస్తీలు మురికి కూపాలుగా మారాయి అంటే అతిశయోక్తి కాదు అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రజల్ని వేధిస్తుండగా పరిశుభ్రత పట్ల ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టి పెట్టకపోవడం అత్యంత బాధాకరం. పరిసర ప్రాంతాలు చెత్త డ్రైనేజీతో దర్శనం ఇస్తుండగా దీనికి తోడు తీవ్రమైన దుర్వాసనతో కాలనీవాసులు వక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఓట్ల ముందు ప్రతి బస్తీని అభివృద్ధి పరుస్తామన్న ప్రజాప్రతినిధుల మాటలు వాగ్దానాలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. దాని పర్యవసారం నేడు దుర్గంధమైన ఈ కాలనీలో జీవించే పేద మధ్దతు ప్రజలు ఎన్నో ఆరోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. సకాలంలో చెత్తను తరలించకపోగా వారాల తరబడి రోడ్ల పైన చెత్తాచెదారం దర్శనమిస్తుంది దీనికి తోడు రోడ్లపై ప్రవహిస్తున్న డ్రైనేజీ కంపు ప్రజలకు ఊపిరాడకుండా చేస్తుంది. ముఖ్యంగా దీని కారణంగా ప్రజలు టైఫాయిడ్ డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు పొంచి ఉన్నాయని ప్రజలు భయాందోళన గురవుతున్నారు. యొక్క ప్రజాప్రతినిధి కాలనీవాసుల సమస్యలు పరిష్కరించక పోగా కనీసం ఒక్కసారి కూడా ఈ ప్రాంతాల్ని సందర్శించకపోవడం మరో బాధాకరమైన విషయమని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎటు చూసినా దుర్గంధంతో కూడిన చెత్తచెదారం డ్రైనేజీ నీటి పొంగుల మధ్య జీవనం కొనసాగించాల్సి వస్తుందని కాలనీవాసుల ప్రజలు తమ ఆవేదన వెళ్ళు బచ్చు తున్నారు. ఓటేసి ప్రజాప్రతిని ఎల్లుకుంటే తమకు ఎందుకు ఇంత ఇబ్బందులు వచ్చినా పట్టించుకోవడంలేదని ప్రజాప్రతితులపై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలామంది టైఫాయిడ్ జ్వరాలతో మంచాన పడితే మరెందరో సీజనల్ వ్యాధులు సోకుతాయని భయభ్రాంతులకు గురవుతున్నారు. పారిశుధ్య విభాగం అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని చాలామంది అధికారులు నేతల తీరుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు అయితే కేవలం ఎన్నికల ముందు డబ్బులు పంచి



ఓట్లు వేయించుకుంటారని తర్వాత తమకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ తమను మాత్రం దుర్గాందము నుంచి విముక్తి కల్పించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలలో పర్యటించి సమస్యలు పరిష్కరించే ప్రజాప్రతితులకు నేతాజీ నగర్ బుద్వేల్ రైల్వే స్టేషన్ శ్రీరామ్ కాలనీ బస్తీలు కనిపించడం లేదా అంటూ తాము ఓటర్లం కామా అంటూ చాలామంది ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు. అనేకమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఏ ఒక్కనాడు అధికారులు తమ కాలనీలను దర్శించిన దాఖలాలు లేకపోగా అపరిశుభ్రంగా ఉన్న చెత్తాచెదారాన్ని అలాగే పొంగుతున్న డ్రైనేజీలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రాన్ని వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీకమిషనర్ రవికుమార్ కు సమస్యలు పట్టవా.....? రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ బీసీగా పనిచేస్తున్న ఏనాడు నేతాజీ నగర్ శ్రీరామ్ కాలనీ బుద్వేల్ రైల్వే స్టేషన్ ప్రాంతాలలో పర్యటించలేదని స్థానికులు వాపోతున్నారు. సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉదయాన్నే ఫోటోలకు ఫోజులిచ్చే కమిషనర్ ఒక్కసారి తమ కాలనీలా దుస్థితిని పర్యటించి చూడాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఎలాగూ ప్రజా ప్రతినిధులు పట్టించుకోరు తమ కాలనీలను చూడడానికి రారు కనీసం డిప్యూటీ కమిషనర్ అయినా ఈ సమస్యలపై దృష్టి చారించకపోవడం తమను బాధాకరానికి గురిచేస్తుందని ప్రజలు వాపుతున్నారు. తమ ప్రాంతాలకు కేటాయించిన శానిటేషన్ విభాగం అధికారులు పారిశుధ్య కార్మికులు నిత్యం ఎప్పటికప్పుడు చెత్త తొలగింపు ఇతర సమస్యలను పరిష్కరిస్తే తమకి దుస్థితి రాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడిగేవారు లేకపోవడంతో తమ కాలనీల ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా వంటి వ్యాధులు ప్రమాదాన్ని పొంచి ఉంటే అధికారుల్లో ప్రజాప్రతినిలో ఇంత నిర్లక్ష్యం వహించడం భావ్యం కాదని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సంబంధిత సర్కిల్ అధికారులు అలాగే డ్రైనేజీ సమస్యలు పరిష్కరించేందుకు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ శివరేజ్ బోర్డ్ అధికారులు స్పందించి నేతాజీ నగర్ బుద్వేల్ రైల్వే స్టేషన్ శ్రీరామ్ నగర్ కాలనీలలో పరిశుభ్ర వాతావరణన్ని కల్పించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో మూడు కాలనీల ప్రజలు జిహెచ్ఎంసి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## ఆగని ఇసుక అక్రమ దందా





ఆమనగల్లు,జులై 07(నేటి శుభోదయ): ఆమనగల్లు,తలకొండపల్లిమండలాల సరిహద్దు గ్రామాలైన చుక్కాపూర్ మరియు చెన్నారం గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా దందా మూడు పువ్వులు ఆరుకాయలు అన్నచందంగా నడుస్తున్నది.కొంతకాలంగా ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నది.అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో ప్రభుత్వానికి లక్షల రూపాయల్లో గండిపడుతున్నది. మండల కేంద్రంతో పాటు, ముఖ్యంగా చుక్కాపూర్,చెన్నారం గ్రామాల్లో అక్రమంగా ఇసుకను ఫిల్టర్ చేస్తూ పెద్ద ఎత్తున ఇసుకను డంపులుగా ఏర్పాటు చేసి ట్రాక్టర్,టిప్పర్ల ద్వారా పట్ట పగలే యథేచ్ఛగా అక్రమఇసుకరవాణాదందా కొనసాగిస్తున్నారు. దీనిపై సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా,ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగి స్తున్నారన్న ఆరోపణలున్నాయి. అక్రమార్కులు అదును చూసి ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అక్రమ ఇసుక రవాణ పై సమీప పొలాల రైతులు,ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా ఇసుకను నీటి బోర్ ల ద్వారా ఇసుకను ఫిల్టర్ చేస్తుండటంతో సమీప రైతుల పొలాలలోని బోర్లు అడుగంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అక్రమంగా ఇసుకను డంప్ లుగా ఏర్పాటు చేసి తరలిస్తున్న వ్యక్తులపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సమీప రైతులు,గ్రామస్తులు కోరుతున్నారు.

## ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం



మహేశ్వరం ప్రతినిధి.జులై7(నేటి శుభోదయ): మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫార్మాసిటి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం కీలకపాత్ర పోషించిందని. అప్పటి మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీసుకున్న ప్రత్యేక మద్దతుతో, రైతులకు ఎకరా నష్టానికి ఒక గుంట భూమి చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారని.ఆ విజ్ఞప్తిని అంగీకరించిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో, భూములు కోల్పోయిన రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. ప్రస్తుతం ఆ పట్టాలకు ప్లాట్ నంబర్లు కేటాయించబడుతున్న సందర్భంలో, కందుకూరు మండల టీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## మేకపాటి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మానం మస్తానయ్య



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు): ఉదయగిరి వైసిపి ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి లో జరిగిన నియోజకవర్గ నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో ఉదయగిరి వైసీపీ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డిని, వైసిపి నెల్లూరు జిల్లా పరిశీలకులు జంకె వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన ఉదయగిరి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు మానం మస్తానయ్య. ఈ కార్యక్రమంలో దర్శి వెంకటేశ్వర్లు, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు

## వి.ఎస్ కేర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ను ప్రారంభించిన శ్రీరాములు అందెల

మహేశ్వరం ప్రతినిధి.జులై7(నేటి శుభోదయ): మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో డాక్టర్ రామ్ ప్రదీప్ నూతనంగా ఏర్పాటుచేసిన వి.ఎస్ కేర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ నాణ్యమైన





వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, మాజీ కార్పొరేటర్లు ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, బీమ్ రాజ్, విజయలక్ష్మి రాజు, రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ రూపొందించిన సమగ్ర సమాచార సంపుటిక బుక్ లెట్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం,**(నేటి శుభోదయ):** తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ రూపొందించిన సమగ్ర సమాచార సంపుటిక బుక్ లెట్ ను, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల చదువు మధ్యలో నిలిపి వేసిన వారికి మరో అవకాశం కల్పిస్తూ 10వ తరగతి, ఇంటర్ పూర్తి చేసేలా తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ పని చేస్తుందని అన్నారు. 14 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఓపెన్ స్కూల్ 10వ తరగతి, 15 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ లభిస్తుందని అన్నారు. ఓపెన్ స్కూల్ నందు తరగతులు సెలవు దినాల్లో ఉంటాయని, రెగ్యులర్ గా బయట పనులు చేసుకుంటూ చదువుకోవచ్చని, 10వ తరగతి ఫీజు 1500, ఇంటర్ ఫీజు 1800 రూపాయల లోపు ఉంటుందని అన్నారు. ఈ ఫీజుతో పాఠ్య పుస్తకాలను సైతం విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గలవారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ బుక్లెట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావు, అడల్ట్ ఎడ్యుకేషన్ డి.డి. అనిల్,సూపరింటెండెంట్ చావా శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో(62) ఫిర్యాదులు

**ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా పరిష్కరించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు**



ఇబ్రహీంపట్నం జూలై 7 ( నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ - 29, ఇతర శాఖలకు - 33, మొత్తం 62 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సేవలు అభినందనీయం



ఖమ్మం,**(నేటి శుభోదయ):** హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మద్దినేని ప్రసాదరావు కమల ఆర్థిక సహకారంతో మ్యాక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా స్యూటికల్ సైన్సెస్ నందు రెండవ సంవత్సరం చదువుతున్న వేగినాటి దీపికకు రెండవ సంవత్సరం కాలేజీ కు కట్టవలసిన 35 వేల రూపాయల చెక్కును ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా దీపికకు అందజేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకూడదని గొప్ప లక్ష్యంతో సేవలందిస్తున్న హెల్పింగ్ హాండ్స్ సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. దీపికను కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేసిన మద్దినేని ప్రసాదరావు కమలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ కోఆర్డినేటర్ యలమద్ది వెంకటేశ్వర్లు ( వైవి), సభ్యులు సిరిపురపు రమణారావు, కొంగర పురుషోత్తం రావు, ఏపూరి నాగేశ్వరరావు, మద్దినేని కమల తదితరులు పాల్గొన్నారు. అనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు జిల్లా కలెక్టర్ కి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజావాణి పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలి**

**మండల స్థాయిలో అధిక సమస్యలు పరిష్కారం కావాలి**



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2025 జనవరి నుండి



ఇప్పటి వరకు పెండింగ్ ఉన్న185 ప్రజావాణి దరఖాస్తులను 7 రోజుల్లో పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలలో నమ్మకం కలిగించాలని తెలిపారు. జిల్లా అధికారులు ప్రతి వారం మండల అధికారులతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై సమీక్షించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం మండల స్థాయిలో సమర్థవంతంగా చేపట్టాలని, ప్రజల సమస్యలు చాలా వరకు మండలంలోనే పరిష్కారం కావాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ ప్రజలకు సంబంధించిన సామూహిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఒక అడుగు ముందుకు వేసి పని చేయాలని అన్నారు. జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ అక్కడ ఉన్న గ్యాప్స్ ను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి చెక్ లిస్ట్ తయారు చేసుకొని ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై ఫీడ్ బ్యాక్ అందించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామం వినోబా (నవోదయ) కాలనీ వాసులు సర్వే నెంబర్ 147, 148, 149 లో గత 11 ఏళ్లుగా భూదాన యజ్ఞ బోర్డు చైర్మన్ 2 వేల కుటుంబాలకు వంద గజాలు చొప్పున ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఆధారంగా ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని, త్రాగునీరు, కరెంట్ వంటి మౌళిక వసతులు కల్పించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ఉత్తర్వుల ప్రకారం ప్రజలు పడుతున్న త్రాగునీరు, విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ



దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓకు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం బుద్దారం గ్రామానికి చెందిన పర్వత నాగమణి తన కుమారుడు శ్రీరామ్ 6వ తరగతి చదువుతున్నాడని, నాయకన్ గూడెం గురుకులంలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, బీసీ సంక్షేమ శాఖ ఆర్.సి.ఓ. రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజర్ల మండలం అన్నవరం గ్రామ పంచాయతీకి చెందిన చల్లా తిరుపతమ్మ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరానికి చెందిన ఎం. మల్లేశ్వరి తాను పిజి



డిప్లమా కంప్యూటర్ చేసి ఉన్నానని, ప్రైవేట్ కంపెనీలో ఐదు సంవత్సరాల పాటు పని చేశానని, ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన కంప్యూటర్ అసిస్టెంట్ గా పని చేశానని, పిఎంకేవివై సర్టిఫికెట్ ఉందని, ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వైరా మండలం గండగలపాడు గ్రామ ప్రజలు జాతీయ రహదారి వల్ల భూములు కోల్పోయిన రైతులకు మిగిలిన భూములకు వెళ్లేందుకు మార్గం లేదని, జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డు, పంట కాలువలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ ఖమ్మంకు రాస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పది రోజులలో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం రైల్వే కాలనీ గ్రామస్తులు గ్రామంలో నూతన పంచాయతీ కార్యాలయ భవనం రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ భూములలో నిర్మించాలని, జి.పి. భవనం నిర్మాణం కోసం ప్రైవేటు స్థలాలను సేకరించవద్దని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## 114వ ఫౌండేషన్ కోర్సు ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్ (ఫోకర్స్) ప్రారంభోత్సవం

**114వ ఫౌండేషన్ కోర్సు ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్ (ఫోకర్స్) జూలై 7, 2025న ఐసిఏ ఆర్ -నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ)లో ప్రారంభం.**




రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై7(నేటి శుభోదయ)ఐసిఏ ఆర్ - నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ)లో 114వ ఫౌండేషన్ కోర్సు ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్ (ఫోకర్స్) ప్రారంభోత్సవం జసరిగింది. ఇది అకాడమీ యొక్క ప్రధాన కార్యక్రమం. ఇక్కడ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్ ( ఏ ఆర్ ఎస్ )లో కొత్తగా నియమించబడిన ప్రొబేషనరీ శాస్త్రవేత్తలకు ఫౌండేషన్ శిక్షణ



ఇస్తారు. హైదరాబాద్‌లోని ఐసీరిసాట్ (ఇంటర్నేషనల్ క్రాప్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ సెమియారిడ్ ట్రాపిక్స్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్, ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, యువ శాస్త్రవేత్తలు తమ వృత్తి ఆశయాలను నెరవేర్చుకోడానికి ఇబ్బందులను అధికమించి ఒక బృందంగా పనిచేయాలని సూచించారు. వారి కెరీర్‌లో అనేక మైలురాళ్లను సాధించడానికి విభిన్నంగా పనులు చేయాలని అన్నారు. వ్యవసాయరంగ డిమాండ్‌లను అనుగుణంగా వ్యవసాయ వృద్ధికి తోడ్పడటం తక్షణ కర్తవ్యం అన్నారు. ఈ రంగంలో ఉన్న అనేక సవాళ్లకు సరైన సమాధానాలు, మార్గాలను, పద్ధతులను అభివృద్ధి చేయాలని ఆయన వర్ధమాన శాస్త్రవేత్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఐసీఏఆర్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (హార్ట్ సైన్సెస్) డాక్టర్ హెచ్‌పీ సింగ్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. పెరుగుతున్న జనాభాకు ఆహారం అందించాల్సిన అవసరం, సహజ వనరుల పరిమిత లభ్యత, సహజ వనరుల స్థిరమైన వినియోగం, మరియు అత్యాధునిక పరిశోధనల ద్వారా వ్యవసాయంలో స్థితిస్థాపకతను సులభతరం చేయవలసిన అవసరం వంటి సమకాలీన వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను ఆయన విశదీకరించారు. “విక్షిత్ భారత్-2047” లక్ష్యం చేరుకోటానికి ఆయన పట్టణ ఉద్యానవనాల పరిధిని కూడా వివరించారు. ఈ రంగంలో యువ శాస్త్రవేత్తలు నాయకులుగా ఎదగాలని ఆయన సూచించారు. ఐ సి ఏ ఆర్ -నార్మ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ మాట్లాడుతూ.... ఫోకర్స్ అలాగే అకాడమీ కార్యకలాపాల గురించి వివరించారు. యువ ప్రొబేషనర్లతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఏ ఆర్ ఎస్ లో అగ్రి అండ్ అల్లిడ్ సబ్జెక్ట్స్ 41 విభాగాలు, దేశంలోని 21 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 105 మంది సైంటిస్ట్ ప్రొబేషనర్లు 3 నెలల వ్యవధి ఫౌండేషన్ శిక్షణ నార్మ లో పొందుతారు. ఎక్స్‌టెన్షన్ సిస్టమ్స్ మేనేజ్‌మెంట్ ( ఎక్స్ ఎస్ ఎం ) డివిజన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, హెడ్ డాక్టర్ ఆర్ వెంకటకుమార్, అకాడమీ రీసెర్చ్ సిస్టమ్స్ మేనేజ్‌మెంట్ ( ఆర్ ఎస్ ఎం ) డివిజన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఉమేష్ హుదేదమణి ప్రోగ్రామ్ డైరెక్టర్లుగా ఉన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అకాడమీలోని ఫ్యాకల్టీ, శాస్త్రవేత్తలు మరియు నార్మ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పై విమర్శలు చేయడం తగదు

**ముందు 6 గ్యారంటీలు అమలు చేయండి**

**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీ ఆర్ఎస్ నాయకులు లాలా గారి జంగయ్య**

ఇబ్రహీంపట్నం జూలై 7 (నేటి శుభోదయ) : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే



మంచిరెడ్డి కిషన్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సరైంది కాదని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లాలగారి జంగయ్య అన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోయింది కేవలం మంచిరెడ్డి కిషన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు.రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి దాదాపుగా మూడు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన 6 గ్యారంటీలు ఎక్కడ పూర్తిగా అమలు చేశారో చెప్పాలన్నారు. అధికారం లోకి రాగానే 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేసి తిరుతామని గొప్పలు చెప్పి ఇప్పడికి చేసింది ఏమి లేదని అన్నారు.పరిపాలన చేత కాక టిఆర్ఎస్ పార్టీ నాయకుల పై విమర్శలు చేస్తూ కాలం ఎల్లదిస్తున్నారని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ లు టిఆర్ఎస్ అయం లో కట్టిన ఇండ్లు ను కేవలం ఇవ్వడానికే మూడు ఏండ్లు గడుస్తున్న ఇప్పడికి ఇవ్వలేక పోవడం మీ పాలనకు నిదర్శనం అని ఏద్దేవా చేశారు. బీ ఆర్ ఎస్ పాలనలో అన్ని రంగాల్లో తెలంగాణ ను అగ్రగామిగా నింపిన బి ఆర్ ఎస్ పాలన ఎక్కడ అన్ని రంగాల్లో వెనక్కు నెట్టుతున్న కాంగ్రెస్ పాలన ఎక్కడ అని అన్నారు. ఇప్పడికైనా విమర్శలు మాని పాలన పై ద్రుష్టి సారించాలని కోరారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి పై విమర్శలు చేస్తే ఊరకునేది లేదని హెచ్చరించారు. విమర్శలు మాని ఉన్న కొంత కాలం పాలన పై దృష్టి సారించి ఇచ్చిన హామీలు అమలు చేసి విదంగా ఉండాలని కోరారు.

## గురుపూర్ణిమ మహోత్సవానికి ఆహ్వానం



ఆమనగల్లు,జులై 07(నేటి శుభోదయ): ఆమనగల్లు పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో జూలై 10వ తేదీ గురువారం గురుపూర్ణిమ మహోత్సవం సందర్భంగా ఆలయంలో శ్రీ చాంద్రమానేన విశ్వావసు నామ సంవత్సర ఆషాఢ శుద్ధ పౌర్ణమి గురువారం నాడు ఉదయం నుండి బాబా వారికి అష్టోత్తర శతకలశ క్షీరాభిషేకంతో విశిష్ట పూజలు,అభిషేక కార్యక్రమాలు వ్రతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని షిరిడి సాయిబాబా సేవ సంస్థాన్ ఆలయ కమిటీ వారు తెలిపారు.గురుపూర్ణిమ సందర్భంగా జరగనున్న ఈ కార్యక్రమం ఆమనగల్లులో భక్తుల ఆధ్యాత్మిక భావాలను ఉద్రేకింపజేసేలా ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## పోర్చుగల్ లో ఉపాధి అవకాశాల కోసం దరఖాస్తు సమర్పించాలి

**- జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

ఖమ్మం, **(నేటి శుభోదయ):** పోర్చుగల్ లో ఉపాధి అవకాశాల కోసం దరఖాస్తు సమర్పించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా పోర్చుగల్ లో హెూటల్ మేనేజ్మెంట్, హౌజ్ కీపర్, సేల్స్ ఎక్జిక్యూటివ్, స్పా థెరపీ, ఈవెంట్ కో ఆర్డినేటర్ వంటి పోస్టులకు, విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు ఉన్నాయని, 21 నుంచి 40 సంవత్సరాలు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, వీరికి 2 నుంచి 5 సంవత్సరాల అనుభవం ఉండాలని అన్నారు. పోర్చుగల్ లో డిప్లొమా/డిగ్రీ హెూటల్ మేనేజ్మెంట్ అర్హతతో ఎఫ్ అండ్ బీ మేనేజర్, హౌస్ కీపింగ్ సూపర్వైజర్, హౌస్ కీపర్, వేయిటర్ ఖాళీలు, ఐటిఐ / డిప్లమా ఎలక్ట్రికల్ వర్క్ తో మెయింటనెన్స్ టెక్నీషియన్, కులినరి ఆర్ట్స్ లో డిగ్రీతో ఎగ్జిక్యూటివ్ చెఫ్, కుక్, ఇంటర్మీడియట్ సరైన అనుభవంతో కిచెన్ అసిస్టెంట్, మార్కెటింగ్ డిగ్రీతో సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఈవెంట్ మేనేజ్మెంట్ డిగ్రీతో ఈవెంట్ కో ఆర్డినేటర్, మసాజ్ థెరపీ సర్టిఫికెట్ అర్హత తో స్పా థెరపిస్ట్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. అభ్యర్థులకు వేతనం 90 వేల నుంచి లక్షా 50 వేల రూపాయల వరకు నెలకుఅందుతుందని,ఆసక్తిఅర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తు, రెజ్యూమ్ లను tomcom.resume@gmail.com కు మేయిల్ చేయాలని మరిన్ని వివరాలకు 9440052592, 9440049937, 9440051452 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.

## ఎస్.అనిల్, పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధానకార్యదర్శి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 7(నేటి శుభోదయ): పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి ధర్నా చౌక్ వరకు భారీర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగులో ఉన్న సుమారు 8వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిల చెల్లింపులో కేసీఆర్ ప్రభుత్వం అవలంబించిన నిర్లక్ష్య పద్ధతులనే,కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించడం బాధాకరమన్నారు.వేల కోట్ల రూపాయల ఫీజులు బకాయిలతో ఇబ్బందులు పడుతున్న యాజమాన్యాలు, విద్యార్థుల వద్ద ఫీజు వసూళ్లకు పాల్పడుతున్నాయన్నారు. ఫీజులు కట్టలేని విద్యార్థులు, సర్టిఫికెట్లు అందక పైచదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిణామాలు పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న వివక్షతను తెలియజేస్తున్నాయని ఆరోపించారు.విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరోవైపు గురుకులాలు, కేజీబీవీలు సమస్యలకు నిలయాలుగా మారాయన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలు సౌకర్యాలు కల్పించకుండా,ఫీజుల దోపిడికీ పాల్పడుతున్నాయన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజుల బకాయిలను చెల్లించాలని,విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే పీ.డీ.ఎస్.యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉదృతం చేస్తామన్నారు. పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో పుస్తకాల పంపిణీ ఇంకా పూర్తి కాలేదన్నారు.బెస్ట్ అవైలబుల్ 200 కోట్లు ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కేజీబీవీ విద్యార్థులకు వెంటనే పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు.అన్ని గురుకులాలు,కేజీబీవీలకు సొంత భవనాలు,ప్రభుత్వ స్కూళ్లల్లో టాయిలెట్స్, స్వచ్ఛమైన తాగునీరు, మూత్రశాలలు,మరుగుదొడ్లు వంటి మౌలిక సౌకర్యాలను కల్పించాలన్నారు. పీ.డీ.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల డిమాండుకు అనుగుణంగా సీట్లను పెంచాలన్నారు.సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు ఫ్రీ బస్ పాసులు ఇవ్వాలని,అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు అనిల్,జిల్లా సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్,కోశాధికారి నిఖిల్,జిల్లా నాయకులు సృజన్,నిశాంత్,మహేందర్, చరణ్,ప్రమోద్, స్వరాజ్,సిద్ధార్థ్,పల్లవి, రాజశ్రీ, రమ విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతనంగా కూకట్పల్లి సిఐగా బాధ్యతలు చేపట్టిన కె.వి సుబ్బారావు

మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన

కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య,కార్యవర్గ సభ్యులు.



సాధనాల వీరేంద్ర నీటి శుభోదయ కూకట్పల్లి, జూలై 07, 2025.: కూకట్పల్లి సీఐగా శనివారం రోజు కె.వి సుబ్బారావు నూతనంగా బాధ్యతలు చేపట్టారు.ఈ నేపథ్యంలో సోమవారం రోజు కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య,కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీఐ కె.వి సుబ్బారావు మాట్లాడుతూ కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరు ఏలాంటి సమస్యలు,ఇబ్బందులు ఉన్నా తమను సంప్రదించాలని కోరారు. కూకట్పల్లి జోన్ లోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలను పరిరక్షిస్తూ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన మాట్లాడారు.అలాగే ఎవరైనా చట్టా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారి పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ కె.వి సుబ్బారావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్,జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,సుజాత,సభ్యులు శైలజ,సునీత తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 7(నేటి శుభోదయ): ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఈ నెల 10 నుండి 16వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలను జిల్లాలో పండుగ



వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం జరిగిన జిల్లా సమాఖ్య సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.విజయోత్సవ సంబరాల కోసం చేపడుతున్న చర్యల గురించి డీఆర్డీఓ సాయగౌడ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయోత్సవ సంబరాల సన్నద్ధత,కార్యాచరణ కోసం ఈ నెల 8న అన్ని మండలాలలో మండల సమాఖ్య సమావేశాలు,9 వ తేదీన గ్రామ సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు.మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు విజయోత్సవ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొనేలా చూడాలన్నారు. అర్హత కలిగిన సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇతర ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తూ, రాష్ట్రంలో



మహిళా సాధికారత సాధించాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమలు చేస్తుండడంతో పాటు మహిళా సంఘాలకు మహిళా శక్తి క్యాంటీన్ లు,ఆర్టీసీలో అద్దె బస్సులు,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ,పెట్రోల్ బంకులు,సోలార్ పవర్ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు.ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారాలు,ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తూ అభ్యున్నతి సాధించేలా తోడ్పాటును అందించాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 126 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 7(నేటి శుభోదయ): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన



ప్రజావాణి కార్యక్రమానికి 126 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ,డీఆర్డీఓ సాయాగౌడ్,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,మెప్మా పీ.డీ రాజేందర్,నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 7(నేటి శుభోదయ): జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి సందర్శించారు.సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు.కలెక్టర్‌వెంటఏ.ఓ ప్రశాంత్,ఎన్నికలవిభాగంసిబ్బంది సాత్విక్,విజయేందర్‌తదితరులు ఉన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు



పెద్దపల్లి,ముత్తారం:నేటి శుభోదయం:07: జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్) ట్రేడ్ యూనియన్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పు చేస్తున్న నిర్ణయానికి వ్యతిరేకిస్తూ కలిసికట్టుగా కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలన్నారు.1996 చట్టం పూర్తి స్థాయిలో అమలు చేయాలని, కార్మిక సంఘాల నాయకులతో వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ వేయాలని, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని,వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను కార్మిక సంక్షేమం కోసం వినియోగించాలని, అన్ని రంగాల కార్మిక సోదరులు సమ్మెలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలాని కుమారస్వామి,రామిండ్ల శ్రీశైలం, నీరటి రమాకాంత్, కండే శివమణి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పానుగంటి ప్రధమ వర్ధంతి



దమ్మపేట ప్రతి నిది **(నేటి శుభోదయ):** దమ్మపేట మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్, తుమ్మల ప్రధాన అనుచరుడు పానుగంటి సత్యం కి దమ్మపేట ప్రెస్ క్లబ్ ఘన నివాళి ఘటించారు దమ్మపేట గ్రామ పెద్దగా గత ఐదు దశాబ్దాలు సేవా కార్యక్రమాలు చేసి, రాజకీయ పదవులకు వన్నె తెచ్చి, సామాన్యుడి నోటి వెంట అన్నా అని పిలవబడే పానుగంటి సత్యం 2024 వ సంవత్సరం, జూలై 7 వ తేదీన పరమపదించారు. పానుగంటి సత్యం తనయుడు లక్ష్మణ్ గౌడ్ నిర్వహించిన ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో దమ్మపేట నలుమూలల గ్రామవాసులు పాల్గొని ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పానుగంటి సత్యం 18 సంవత్సరాల వయసులోనే ప్రజలకు సేవ చేయాలనే దృక్పథం తో సేవ చేస్తూ, దమ్మపేట మండల రాజకీయాల్లో గడిచిన ఐదు దశాబ్దాల్లో తనదైన శైలిని చూపించారు. మండల ప్రజలకు, జిల్లా నాయకులకు పానుగంటి సత్యం పేరు తెలియని వారు లేరు అనడంలో ఆశ్చర్యం లేదు, పానుగంటి సత్యం 30 సంవత్సరాలకు పైగా మండల పార్టీ అధ్యక్ష పదవులు చేశారు. 1969లో తెలంగాణ ప్రజా సమితి పార్టీ తో కలిసి తొలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ప్రధాన అనుచరుడుగా మూడు దశాబ్దాలు పైగా వారితో కలిసి పని చేశారు, చేసిన పలు సేవా కార్యక్రమాలను తలచుకొని వారి అభిమానులు పానుగంటి సత్యం కి జోహార్లు అమర్ రహే, సత్యం అన్న సాధించిన ఆశయాలను అభిమానులుగా కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ప్రెస్ క్లబ్ సభ్యులు అడపా లచ్చయ్య దొర, చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి, అక్కం సత్యనారాయణ, పిట్టల రాంబాబు, తోట మల్లేశ్వరరావు, గట్ల శ్రీనివాసరావు, కారుమూరి సతీష్, రావు రవిశంకర్, రొయ్యల బాబురావు, కవులూరు వినోద్, పొనుగుపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు

### పేదలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్ బాబు



**మంథని రూరల్, జూలై-07 (నేటిశుభోదయ): తెలంగాణా రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం మంథని మండలంలోని వెంకట పూర్ గ్రామానికి చెందిన చిట్యాల రాజ పోచయ్య అనారోగ్య తో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే సీఎంఆర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.**

## మండలంలో...ఘనంగా పీర్ల పండుగ వేడుకలు



ఏన్కూర్, **(నేటి శుభోదయ):** మొహరం పండుగను పురస్కరించుకొని ఏన్కూర్ మండల పరిధిలోని లింగన్నపేట గ్రామంలో పీర్ల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీర్ల ఊరేగింపుతో గ్రామంలో



సందడి వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచే ఆయా గ్రామాలలో మొహరం వేడుకలను ప్రారంభించి ఇంటింటికీ పీర్లు తిప్పుతూ, ఊరేగిస్తూ సందడి చేశారు. భక్తులు పీర్లకు దట్టీలు, కట్టి కూడకలు కట్న కానుకలు ఇచ్చి తమ భక్తిని చాటుకున్నారు. దీంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .అనంతరం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. హిందూ ముస్లింలు ఒకటిగా జరుపుకునే ఈ పండుగను వైభవంగా జరుగుతుండగా నిమజ్జన ఉత్సవాలు నిర్వహిస్తారు. హసేన్, హుస్సేన్ కర్బ లా మైదానంలో యుద్ధం చేసి కుటుంబ సభ్యుల అనుచరులతో సహా వీర మరణం పొందటం జరిగిందని వీరి అమరత్వాన్ని స్మరిస్తూ ఈ పండుగను జరుపుకుంటామని మత పెద్దలు తెలియజేశారు. పీర్ల పండక్కు నిప్పుల మీద నడవడం ప్రత్యేక ఆనువాయితీగా వస్తుందని తెలిపారు. ఈ పండుగ హిందూ ముస్లింల ఐక్యత కు ప్రతీక గా నిలుస్తుందని అన్నారు.

## బాలమాకుల గ్రామంలో రెండు కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే



శంషాబాద్ ప్రతినిధి.జులై7(నేటి శుభోదయ): అభివృద్ధికి తన మొదటి ప్రాధాన్యతను ఇస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్ మండల్ పరిధిలోని పాలమాకుల గ్రామంలో ఈరోజు దాదాపు రూ.2 కోట్ల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనం, ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా అంగన్వాడి భవన నిర్మాణానికి, గ్రామంలోని వివిధ బస్తీలలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించమే తన ముందున్న లక్ష్యమని ఆయన అన్నారు. అభివృద్ధికి



ఆమడ దూరంలో ఉన్న శంషాబాద్ మున్సిపల్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలను ఈరోజు ఎంతగానో అభివృద్ధి చెందాయి అని ఆయన గుర్తు చేశారు. అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను వెచ్చించి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు, గ్రామ పంచాయతీల భవనాలు, వార్డు భవనాలు, ప్రతి గ్రామానికి మెరుగైన రోడ్లను వేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రజల భాగస్వామ్యంతో శంషాబాద్ మండల పరిధిలోని గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. అభివృద్ధికి ఆమన దూరంలో ఉన్న గ్రామ గ్రామీణ పంచాయతీలు అభివృద్ధి పనులతో వెలిగిపోతున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధిలో రాజీ పడబోనని ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేధిస్తూ ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి చెందని ఏ గ్రామాలు ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంతో నిధులు మంజూరు చేయించి అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తారని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మండల పరిధిలోని గ్రామ గ్రామీణ పంచాయతీల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూతురిని హత్య చేసిన కేసులో
### ఇద్దరు నిందుతులకు జీవిత ఖైదు విధించిన న్యాయస్థానం

ఖమ్మం, **(నేటి శుభోదయ):** వివాహేతర సంబంధంతో తన 11 ఏళ్ల కూతురిని హత్య చేసిన ఘటనలో ఇద్దరు నిందుతులకు జీవిత ఖైదు విధిస్తూ న్యాయమూర్తి యం. శ్రీనివాసరావు ( 6వ ఏడిజే కోర్టు సత్తుపల్లి) తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళ్లితే ఖమ్మం జిల్లా బోనకల్లు గ్రామానికి చెందిన పాలేపు సునీత (32 ), అనే వివాహిత తన మామ (భర్త తండ్రి) అయిన పాలేపు నరసింహారావు (65) తో అక్రమ సంబంధం పెట్టుకొని, 2022 ఫిబ్రవరి 8న ట్రాలీ డ్రైవర్ అయిన భర్త హరికృష్ణ బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లో వీరిద్దరూ కలసి వుండగా పెద్ద కుమార్తె చూసిందని, ఏలాగైన అడ్డు తొలగించాలని ఉద్దేశ్యంతో మెడకు వైరు వేసి లాగారు. అనంతరం భర్తకు ఫోన్ చేసి పెద్ద కుమార్తె ఆరోగ్యం బాగలేదని చెప్పి 108 అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. అప్పటికే చనిపోయిందని డాక్టర్లు ధృవీకరించడంతో పోస్ట్ మార్టమ్ నిమిత్తం మార్చురికి తరలించారు. హాస్పిటల్ కు చేరుకున్న భర్త హరికృష్ణ కూతురు మెడపై నల్లగా కమిలినట్లు వుండటంతో స్థానిక బోనకల్లు పోలీస్ స్టేషన్ లో 2022 ఫిబ్రవరి 9న ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దర్యాప్తు చేపట్టిన పోలీసులు వాస్తవాలు కనిపెట్టి పాలేపు సునీత, నరసింహారావు లను అరెస్ట్ రిమాండ్ కు తరలించారు.కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ ఎస్ కే అబ్దుల్ పాషా వాదించారు. విచారణ అధికారులు. సిఐ ఓ మురళి, ఎస్ఐ కవిత, కోర్టు కానిస్టేబుల్ బి. అరవింద్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## జీవో నెం.282 అమలును నిలిపివేయాలి
### కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 7(నేటి శుభోదయ): రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 282ను నిరసిస్తూ,ఆ జీవోను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ధర్నా చౌక్ వద్ద దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎం.సుధాకర్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వై.ఓమయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జి.భూమయ్య మాట్లాడుతూ జులై 5న రాష్ట్ర



ప్రభుత్వ కార్మిక శాఖ షాప్స్ -ఎస్టాబ్లిష్మెంట్ చట్టంలో సవరణ పేరుతో జీవో నెం:282 ను విడుదల చేసిందన్నారు. వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగులతో,కార్మికులతో రోజుకు 10 గంటలు పనిచేయించుకోవచ్చుని, వారానికి 48 గంటలు మించకూడదని,అది దాటితే ఓటి చెల్లించాలని ఈ జీవోలో పేర్కొన్నదన్నారు. అయితే ఈ జీవోలో అస్పష్టత,సందేహాలు ఉన్నాయన్నారు. కార్మికులతో,కార్మిక సంఘాలతో చర్చించకుండా తీసుకువచ్చిన ఈ జీవోను వ్యతిరేకిస్తున్నామని,వెంటనే జీవో నెంబర్ 282 అమలును నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.పని గంటల పెంపు విషయంలో,మోడీ ప్రభుత్వ విధానాన్నే,కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే అనధికారికంగా 10 గంటల చొప్పున పనిచేయిస్తున్న యాజమాన్యాలు,ఈ జీవో కారణంగా చూపి,మరింత శ్రమదోపిడీకి పాల్పడతాయన్నారు. మల్టీ నేషనల్,అతి పెద్ద షాపింగ్ మాల్స్ లో సెక్యూరిటీ గార్డులు,సేల్స్ పర్సన్స్,ఇతర సిబ్బంది రోజంతా నిలబడే పనిచేస్తున్నారన్నారు.వీరి శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదన్నారు.కార్మికులకు అందుతున్న సౌకర్యాలు వేతనాలపై కార్మిక శాఖ వద్ద నివేదికలు ఉన్నాయా? అని ప్రశ్నించారు.జీవోలో పనిగంటలను పెంచుతూ మాత్రమే పేర్కొన్నారనీ,కానీ కార్మికుల ఉద్యోగ భద్రత, ఆరోగ్య,జీవన భద్రత,తగిన వేతనాలపై స్పష్టత లేదన్నారు. జీవోలో వారి కనీస వేతనం ఎంతో ప్రకటించాలన్నారు. అస్పష్టమైన జీవోవల్ల వాణిజ్య సంస్థలు,యాజమాన్యాలు లాభం పొందుతాయి కానీ, అందులో పని చేసే కార్మికులకు ప్రయోజనం లేదన్నారు.పైగా మరింత శ్రమదోపిడికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి కార్మిక శాఖ జీవోను అభయన్స్ లో పెట్టి కార్మిక సంఘాలతో చర్చ జరపాలని, అప్పటివరకు జీవో అమలును ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సాయన్న,రాములు,రవి, ఇమ్రాన్ అలీ,ప్రసాద్,కిరణ్, సురేష్,నవీన్,గంగాధర్,లక్ష్మీ, నరసయ్య,గంగారం తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబరు 282 జీవోను రద్దు చేయాలి
### 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి
### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు



ఇబ్రహీంపట్నం జూలై 7 ( నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారం వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేకచట్టాల ను తీసుకొస్తా వున్నారు, గత 150 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 43 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి



కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా చట్టాలను మారుస్తా ఉన్నాడు,8 గంటల పని దినాన్ని 10 గంటలకు మారుస్తున్నారు, దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీ కరణ చేస్తావున్నారు, రైల్వేలు, విమానాశ్రయాలు, జాతీయహరహదారులు,బ్యాంకులు ప్రైవేటు పరం చేస్తూ పిఎఫ్ ఈఎస్ఐ కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పుతున్నాడు, 2020లో కరోనా టైం లో 43 కార్మిక చట్టాలను 4 కోడ్ మార్చాలని పార్లమెంటులో ఆమోదం పెట్టారు బిజెపి ప్రభుత్వం, కాంగ్రెస్ వచ్చిన తర్వాత నిన్న తేది 6/07/2025 న కాంగ్రెస్ ప్రభుత్వము జీవో నెంబర్282 జీవోను ఇంప్లిమెంట్ చేశారు, కార్పోరేటు లాభాల కోసం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలుగా మార్చొద్దు శ్రమ దోపిడీకి గురి చేసే జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం జాతీయ రహదారి పైన నిరసన వ్యక్తం చేస్తూ జీవో నెంబర్ 282 జీవో కాపీలను తగలబెట్టారు చేశారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పగడాల యాదయ్య చంద్రమోహన్ మధుసూదన్ రెడ్డి కందుకూరి జగన్ సుమలత కవిత ప్రకాష్ కరత్ శంకర్ జగన్ గణేష్ విజయమ్మ సామెల్ ప్రణయ్ నరసింహ అంజయ్య రామచందర్ జంగయ్య ఎల్లేష్ స్వప్న బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు

### కంచర్ల రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి
## నివాళులు అర్పించిన షేక్ రజ్జబ్ బాషా



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): ప్రముఖ విద్యావేత్త, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్అధినేత కీర్తిశేషులు కంచర్ల రామయ్య చిత్రపటానికి పూలమాలల రెడ్డి నివాళులర్పించిన ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ భాష. సోమవారం కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు ఆయన తెలిపారు. అనంతరం తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తో ప్రత్యేక సమావేశమైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా...

- మండిపడిన విద్యార్థి లోకం
- విజయవాడలో భారీ ర్యాలీ
- ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీ ఎదుట విద్యార్థుల బైఠాయింపు
- పోలీసుల రంగప్రవేశంతో రణరంగంగా మారిన వాతావరణం
- లోనికి అనుమతించని పోలీసులు
- రోడ్డుపై పడుకుని నిరసన తెలిపిన పానుగంటి చైతన్య
- చివరికి అధికారులే బయటకు వచ్చి వినతిపత్రం స్వీకరించడంతో శాంతించిన విద్యార్థులు



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ప్రకాశం): "వైద్యో.. నారాయణో... హరి! అంటే వైద్యుడు దైవంతో సమానమని అర్థం. అటువంటి ఆధునిక దేవుళ్ళను తయారు చేసేందుకు, నిరుపేద విద్యార్థులను డాక్టర్లుగా తీర్చిదిద్దేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ 8వేల 500 కోట్ల వ్యయంతో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను కొత్తగా ఏర్పాటు చేస్తే.. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని ప్రైవేటు పరం చేసే కుట్రలకు తెరతీశారు." అని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆరోపించారు. దీని వలన కొన్ని వేల మంది మెరిట్ విద్యార్థులకు ఎంబిబిఎస్ విద్య దూరమౌతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం మండిపడింది. వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు విజయవాడకు తరలివచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య నేతృత్వంలో విజయవాడలోని గుణదల ప్రాంతంలో ఉన్న ఎన్టీయార్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గొంతెత్తి నినదిస్తూ ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీ చేరుకున్నారు. అక్కడే బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతిపత్రం సమర్పించేందుకు లోపలికి వెళ్ళేందుకు ప్రయత్నించారు. అయితే విద్యార్థులు అక్కడికి చేరుకోవడానికి ముందే భారీగా మోహరించిన పోలీసులు వారి ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ఈ సమయంలో విద్యార్థులు, పోలీసులకు నడుమ తీవ్ర వ్యాగ్యుద్ధం, తోపులాట జరిగి స్థానిక వాతావరణం రణరంగంగా మారింది. పోలీసుల వైఖరిని ఖండిస్తూ పానుగంటి చైతన్య అక్కడే రోడ్డుపై పడుకుని తన నిరసన వ్యక్తం చేయడంతో విద్యార్థులు ఒక్కసారిగా భగ్గుమన్నారు. దీంతో పరిస్థితి ఎక్కడ చేజారిపోతుందో అన్న ఆందోళనతో పోలీసులు, హెల్త్ యూనివర్సిటీ అధికారులనే బయటికి తీసుకువచ్చారు. దీంతో శాంతించిన విద్యార్థులు తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వారికి సమర్పించారు.

### తనయుడొక మాట - తండ్రి మరో బాట

ఈ సందర్భంగా పానుగంటి చైతన్య మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో కీలక నేతగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెడికల్ కళాశాలను నూటికి నూరు శాతం ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తామని తొలుత విద్యార్థులకు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే తర్వాత స్వయంగా ఆయన తండ్రే అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం నారాయణ మెడికల్ కళాశాల వంటి ప్రైవేటు విద్యాసంస్థలకు దోచి పెట్టేందుకే ప్రైవేటీకరణ మంత్రం జపిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ, ప్రైవేటు



భాగస్వామ్యం (పీపీపీ) పేరిట కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యల ఫలితంగా వైద్య కళాశాలలు పూర్తిగా కార్పొరేట్ శక్తుల పరమై రాష్ట్రంలో పేద మెరిట్ విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య కలగానే మిగిలిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల నష్టపోయేది కేవలం విద్యార్థులు మాత్రమే కాదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలలు ఏర్పడితే కొన్ని వందల పడకలతో కూడిన ప్రభుత్వ ఆసుపత్రి కూడా ఏర్పడుతుందని.. తద్వారా లక్షల మంది పేద వర్గాల ప్రజలకు ఉచిత వైద్యం అందుతుందని.. ఆయన తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం వలన అటు పేద విద్యార్థులు వైద్య విద్యకు, ఇటు పేద ప్రజలు వైద్య సేవకు దూరమవుతున్నారని ఆయన ధ్వజమెత్తారు.

### 5వేలకు 50ఎకరాల భూమి...!?

ఈ కుట్రలో అనేకమంది ప్రజాప్రతినిధులు, మంత్రులు సైతం భాగస్వాములే అన్నది బహిరంగ రహస్యమేనని పానుగంటి చైతన్య ఆరోపించారు. లేకుంటే 50 ఎకరాల భూమిని కేవలం 5వేల రూపాయలకు 66 ఏళ్ల పాటు ఎవరైనా లీజుకు ఇస్తారా...? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇదే చిత్రంగా అనిపిస్తుంటే... ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న పులివెందుల, మార్కాపురం, మదనపల్లె, పాడేరు, ఆదోని వైద్య కళాశాలలకు మంజూరైన 750 సీట్లను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్‌కు లేఖ రాయడం మరింత విచిత్రమని ఆయన ఆగ్రహంతో మండిపడ్డారు.

### ఊరందరిదీ ఒకదారి - ఉలిపికట్టెది మరో దారి

ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా మాకు మెడికల్ సీట్లు పెంచమని అడుగుతుందనీ... ఏపీలో మాత్రం అందుకు విరుద్ధంగా మాకు మెడికల్ సీట్లు వద్దు.. దయచేసి వాటిని వెనక్కి తీసుకోండి అని స్వయంగా కూటమి ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందనీ.. ఆయన వివరించారు. ఊరందరిదీ ఒకదారి అయితే ఉలిపికట్టెది మాత్రం ఇంకో దారి అన్న చందంగా ఉన్న ఈ చర్య కన్నా సిగ్గుచేటైన విషయం ఇంకొకటి ఉంటుందా అని ఆయన కూటమి ప్రభుత్వాన్ని నిలదీసారు. ఇక నిర్మాణంలో ఉన్న పిడుగురాళ్ల, పెనుకొండ, పాలకొల్లు, నర్సీపట్నం, పార్వతీపురం, బాపట్ల, అమలాపురం కళాశాలలన్నీ కూటమి ప్రభుత్వం నిర్ణయం వలన 1800 ఎంబీబీఎస్ సీట్లు కోల్పోయాయని పేర్కొన్నారు.



### పీపీపీ... పేద విద్యార్థుల నెత్తిన టోపీ

అదేమని అడిగితే దేశంలోని అనేక రాష్ట్రాల్లో పీపీపీ విధానం అమలౌతుంది కదా... అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా తెలివితక్కువగా మాట్లాడుతున్నారని చైతన్య వ్యాఖ్యానించారు. అయితే ఆయా రాష్ట్రాల్లో కొత్త మెడికల్ కళాశాలలకు మాత్రమే పీపీపీ విధానాన్ని అమలు చేశారు కానీ... రాష్ట్ర ప్రభుత్వాలే వేలకోట్లు వెచ్చించి నిర్మించిన వైద్య కళాశాలలకు పీపీపీ విధానం అమలు



చేయలేదన్న వాస్తవాన్ని పాలకులు గుర్తెరగాలని ఆయన హితవు పలికారు. కేవలం భూములు మాత్రమే లీజుకి ఇచ్చి ప్రైవేట్ ద్వారా కళాశాలలు నెలకొల్పేలా ఆయా ప్రభుత్వాలు చర్యలు చేపట్టారని, దానికి పూర్తి విరుద్ధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం 80% నిర్మించబడ్డ కళాశాలలను, చిన్న చిన్న సదుపాయాలు కల్పిస్తే ఎంబిబిఎస్ తరగతులను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయడానికి కుట్ర పన్నారని ఆయన కన్నెర్ర చేశారు.

### విదేశీ వైద్య విద్యార్థులపై కక్ష కట్టిన కూటమి సర్కారు

విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసి, దేశంలో వైద్యవృత్తిని కొనసాగించేందుకు అన్ని అర్హతలను సాధించిన యువ వైద్యుల పట్ల కూడా కూటమి సర్కార్ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని పానుగంటి చైతన్య విమర్శించారు. ఏపీకి చెందిన దాదాపు 1500 మంది యువ వైద్యులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం గత 13 నెలలుగా చెప్పులరిగేలా తిరుగుతున్నా, వారిని పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. పైపెచ్చు తమకు న్యాయం చేయాలని హెల్త్ యూనివర్సిటీ ఎదుట ఆందోళనకు దిగితే, పోలీసులతో వారిని జుట్టు పట్టుకుని ఈడ్చించి, అక్రమంగా అరెస్ట్ చేయించి, అన్యాయంగా టెంపో వాహనాల్లో పోలీస్ స్టేషన్‌కు తరలించడం ద్వారా కూటమి ప్రభుత్వం తన కర్కశత్వాన్ని చాటుకుందని తెలిపారు. వారికి తక్షణమే న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసే ఈ కుట్రలు కుతంత్రాలకు తక్షణమే స్వస్తి పలకాలని పానుగంటి చైతన్య డిమాండ్ చేశారు. విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాగించిన దాఖలాలు చరిత్రలో లేవన్న వాస్తవాన్ని గుర్తెరిగి ఇకనైనా కార్పొరేట్ శక్తుల కొమ్ముకాయడం మానుకోవాలన్నారు. లేకుంటే చరిత్రలో లేకుండా మట్టి కొట్టుకు పోతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలి ఆనంద్‌కుమార్, ఓబుల్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

### పెద్దమ్మ తాండ నుండి కొత్తూరు రోడ్డు పనులు
## పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరం ప్రతినిధి.జులై7(నేటి శుభోదయ): మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దమ్మ తాండ నుండి కొత్తూరు వరకు మంజూరైన రోడ్డు పనులను అధికారులతో కలిసి పరిశీలించిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి అనంతరం సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని, నాణ్యత ప్రమాణాలు పాటించి వీలైనంత త్వరగా పనులును పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు... కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం పండుగ ప్రార్ధనలోపాల్గొన్న
### మాజీ ఎమ్మెల్యే శ్రీ తాళ్ళ వెంకటేష్ యాదవ్



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ/ ప్రకాశం): మొహర్రం పండుగ సందర్భంగా గుంటూరు వెస్ట్



నియోజక వర్గంలో శ్రీనివాస్ పేట లో మా మిత్రుడు షేక్ నైజాం బాబు మరియు కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ప్రత్యేక ప్రార్ధనలు లో పాల్గొన్న గుంటూరు జిల్లా టిడిపి నాయకులు శ్రీ తాళ్ళ వెంకటేష్ యాదవ్ .

### గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం ద్వారా రోడ్లు, కాల్వలలో వ్యర్థాలు లేకుండా చూడవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు



నగర పాలక సంస్థ, గుంటూరు (తేది: 7-7-2025 నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం ద్వారా రోడ్లు, కాల్వలలో వ్యర్థాలు లేకుండా చూడవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. సోమవారం సంగడిగుంట, లాంచెస్టర్ రోడ్, ఐపిడీ కాలనీ, గొలుసు కొండలరావు నగర తదితర ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ పారిశుధ్య పనులపై ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ సచివాలయాల వారీగా మైక్రో ప్యాకేట్స్ ప్రాతిపదికన ప్రజారోగ్య కార్మికులు ఇంటింటి చెత్త సేకరణ చేయాలన్నారు. కార్యదర్శులు విధిగా ఉదయం మస్టర్ సమయానికి హాజరై కార్మికుల పనిని క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సచివాలయం పరిధిలో డంపింగ్ పాయింట్స్ ఉండడానికి వీలు లేదని, త్వరలో ప్రతి ఇంటికి ఆర్ఎఫ్ఐడి ట్యాగ్ లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వార్డ్ ల వారీగా ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి, స్థలాలు శుభ్రం చేసుకోవాలని నోటీసులు ఇవ్వాలన్నారు. స్పందించని వారి స్థలాల్లో జిఎంసి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులను ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ ఆబీద్, ఎస్ఎస్ ఆయూబ్ ఖాన్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి




నేలకొండపల్లి,**(నేటి శుభోదయ):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు కోరారు. మండలం లోని అమ్మగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఖమ్మం పట్టణం కు చెందిన శ్రీకాంత్ రూ.20 వేల విలువైన నోటు పుస్తకాలను వితరణగా అందించారు. సోమవారం జరిగిన ' కార్యక్రమంలో యంఈఓ మాట్లాడారు... ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్థానికులు తప్పకుండా సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులకు ' నోట్ పుస్తకాలు అందించిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వెంగళరావు, మాజీ సర్పంచ్ గండు సతీష్, ఉపాధ్యాయులు జ్యోతిర్మయి, పంచాయతీ కార్యదర్శి హరీష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తు

### అల్లిపురంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయింపు
### దరఖాస్తుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, **(నేటి శుభోదయ):** ప్రజావాణిలో అందించిన దరఖాస్తుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత లబ్ధిదారునికి అల్లిపురంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇంటిని కేటాయించి సమస్యను పరిష్కరించారు. ఖమ్మం మండలం ముస్తఫానగర్ కు చెందిన తుపాకుల శైలజకు 2022 లో వైయస్సార్ కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు కాగా, అప్పుడు అనారోగ్య కారణాల వల్ల ఇల్లు తీసుకోలేక పోయామని, తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ కు ఆదేశాలు జారీ చేసి, ఖమ్మం మండలం అల్లిపురం నందు నిర్మించబడిన ఇందిరమ్మ ఇల్లు (డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల) నందు డి3 బ్లాక్ లో జి1 ఇంటిని తుపాకుల శైలజకు కేటాయించారు. కలెక్టరేట్ లో, కలెక్టర్ ఇందిరమ్మ ఇంటి పట్టా ధృవపత్రంను తుపాకుల శైలజ దంపతులకు సోమవారం అందజేశారు. ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించిన రోజే ఆ సమస్య పరిష్కారమై డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించినందుకు లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కలెక్టర్, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని, నిబంధనల మేరకు ఉన్న ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.

## ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం

### రాష్ట్ర విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్



విజయవాడ, జులై 7 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ): అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.



తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని ఈ విషయంలో ఏవిధమైన అపోహలకు తావు లేదని తేల్చి చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో ఎక్కువ మంది ఇళ్ల స్థలాలు కావాలని అడుగుతున్నారని




ఈ విషయం ఇప్పటికే ప్రభుత్వ దృష్టిలో ఉందని ప్రభుత్వ నిర్ణయం మేరకు అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ విజయవాడ రూరల్ మండలం గన్నవరం నియోజకవర్గంలోని గ్రామాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో చర్చించి విజయవాడ మున్సిపాలిటీలో కలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషితో రాబోయే రెండేళ్ల కాలంలో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం పూర్తవుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అన్నవరం నియోజకవర్గంలో విద్యుత్ ఉప కేంద్రాల మంజూరు చేయడంతో పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను మీరు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గడ్డల చిన్న రామారావు, గ్రామ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ చాగంటి కృష్ణ, కోనేరు సందీప్, కోనేరు పెద్దబాబు, మాజీ సర్పంచ్ వారికూటి కోటేశ్వరరావు, మహిళా నాయకురాలు పొదిలి లలిత, గోగం బాల కోటయ్య, వెల్లాని శరత్, కోనేరు వెంకట నారాయణ, గుడవల్లి నరసయ్య, బొప్పన హరి కృష్ణ, అద్దె పల్లి సాంబు, కొల్ల ఆనంద్,బండి నాని, మధు తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పాలేరు రోల్ మోడల్ గా నిలుస్తుంది

### జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



నేలకొండపల్లి,**(నేటి శుభోదయ):** ఇందిరమ్మఇళ్లనిర్మాణాలలో రాష్ట్రంలోనే పాలేరు నియోజకవర్గం రోల్ మోడల్ గా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్నాయక్ పేర్కొన్నారు. మండలం లోని కోనాయి గూడెంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు డివిజన్ లో నిర్మాణాలు శర వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కు లబ్ధిదారులు రుణపడి ఉంటారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పేదల కు సొంత ఇళ్లు కల నెరవేరుతుందని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఒక్క ఇళ్లు కూడ నిర్మించలేదని అన్నారు. పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్ల ను కేటాయిస్తున్నట్లు తెలిపారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు కాంగ్రెస్ ను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పెంటమళ్ల పుల్లమ్మ, పాపయ్య, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి. మాజీ ఉపసర్పంచ్ వడ్డమూడి నర్సయ్య, కొమ్మినేని విజయ్ బాబు, వడ్డమూడి ప్రసాద్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 10 గంటల పనిదినాల జీవో 282 ను ఉపసంహరించుకోవాలి

### కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దుర్మార్గం..
### జీవో కాపీలను దగ్ధం చేసిన అఖిలపక్ష పార్టీలు, కార్మిక ప్రజాసంఘాలు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, జూలై 07,(నేటి శుభోదయ),: కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన 10 దినాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తూ జీవో విడుదల చేయడం కార్మిక చట్టాలను కాల రాయడమేనని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని గాలికి వదిలి వారి శ్రమను కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, ఏఐటీయూసీ పట్టణ కన్వీనర్ కే శ్రీనివాసరావు లు అన్నారు.. తక్షణం జీవో నెంబర్ 282ను ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష పార్టీలు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 10 గంటల పని దినాలు పెంచుతూ ఇచ్చిన జీవో 282 జీవో కాపీలు దగ్ధం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సిపిఐ పట్టణ కన్వీనర్ మా రెడ్డి శివాజీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కెచ్చుల కల్పన, టిఆర్ఎస్ పట్టణ నాయకులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మా రెడ్డి శివాజీ, బిఆర్ఎస్ పట్టణ సిఐటియు పట్టణ , ఐ ఎన్ టి యు సి పట్టణ నాయకులు మాధవరావు.. ఏఐటీయూసీ పట్టణ కన్వీనర్ కంభంమెట్టు శ్రీనివాస రావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి, టిఆర్ఎస్ నాయకులు కోటగిరి ప్రభుత్వ కుమార్ జై ప్రేమ్ కుమార్ కె సీతామహాలక్ష్మి, సి.పి.ఐ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, శోభన్ బాబు, చంటి, ఉమాదేవి, ఐద్వా నాయకులు నాదెళ్ల లీలావతి,పూర్ణ, గౌతమి,సుబ్బలక్ష్మి సిఐటియు నాయకులు వై వెంకట రామారావు, నాగరాజు, అజయ్ కుమార్, భూపేంద్ర,పెయింటర్ వర్కర్ సీనియర్ నాయకులు జాకీ, రాడ్ బెండింగ్ నాయకులు రాజబాబు, బిల్డింగ్ వర్కర్ సీనియర్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

## మచిలీపట్నంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ దాడులు, సుమారు 8 లక్షల రూపాయలు జరిమానా



మచిలీపట్నం, జులై 7 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ): మచిలీపట్నం నగర పరిధిలో విద్యుత్ వినియోగదారుల గృహాలు మరియు వాణిజ్య సముదాయాలపై విద్యుత్ శాఖ విజిలెన్సు అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్. వాసు మరియు మచిలీపట్నం ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి గోవిందరావు ఆధ్వర్యంలో అధికారులు 34 బృందాలుగా ఏర్పడి 2559 గృహ సర్వీసులు, 455 వాణిజ్య సముదాయాలు తనిఖీ చేశారు. వాటిలో 230 సర్వీసు లకు అదనపు లోడు 356కె. డబ్ల్యూ.మొత్తానికి రు. 7,88,600లు విధించడం జరిగిందన్నారు. విద్యుత్ చౌర్యం చేయడం నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగినట్లయితే ఈ క్రింది ఫోన్ నెంబర్లకు 9440812091, 9440812362, 9440812363 సమాచారం ఇవ్వాల్సిందిగా కోరినారు. ఈ విద్యుత్ విజిలెన్స్ తనిఖీలలో మచిలీపట్నం టౌన్ డిఈఈ ఎం .శ్రీనివాసులు, మచిలీపట్నం డి –3 ఏ.ఈ. ఏ. రమణ మరియు మచిలీపట్నం డివిజన్ పరిధిలోని డిఈఈలు,ఏఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ బకాయిలు చెల్లించండి

### కలెక్టర్ కి పెన్షనర్ల వినతి



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఉద్యోగ బాధ్యతల నుంచి విరమణ పొంది నెలలు గడిచినా బకాయిల చెల్లింపులు జరగలేదని తక్షణం బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి సామూహిక వినతి పత్రం అందజేశారు. సోమవారం




గ్రీవెన్స్ సందర్భంగా పెద్ద సంఖ్యలో కలెక్టరేట్ కు చేరుకున్న పెన్షనర్లు ఉద్యోగ విరమణ అనంతరం తమకు రావాల్సిన గ్రాట్యూటీ, జిపిఎఫ్, లీవ్ ఎన్ క్యాష్మెంట్, కమ్యూటేషన్, టిఎస్జిఎల్ఐ తదతర మొత్తాలను చెల్లించడం లేదని వారు వినతి పత్రంలో తెలిపారు. అవి రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఇదే వేదనతో ఉద్యోగ విరమణ చేసిన కొందరు తనువు చాలించారని వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో ఉద్యోగ విరమణ పొందిన వెంటనే పైన పేర్కొన్న మొత్తాన్ని అందజేసేవారని కానీ ఇప్పుడు ఏడాది గడిచినా అందించడం లేదని దీని వల్ల పిల్లల వివాహాలు, స్థిర నివాసం ఇతర ఆర్థిక అవసరాలు నెరవేర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే ఉద్యోగ విరమణ పొందిన వారి బకాయిలను చెల్లించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయలరవికుమార్, సంఘ బాధ్యులు ఐవి భాస్కరాచారి, పి. వీరభద్రరావు, వి. మేరీ ఏసుపాదం, జి. లక్ష్మి సుజాత, ఎండి మహబూబ్ –అలీఖాన్, ఎస్ కె మహ్మద్ హుస్సేన్, కె. నాగప్రసాద్, జి. కృష్ణారావు, తాడి అంజలి, కె. అన్నమ్మ, ఎం. నారాయణ, పీవీఆర్కే ప్రసాదరావు, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ లు పెంచినందుకు అభినందనలు వెల్లువ



ఏన్కూర్,**(నేటి శుభోదయ):** గత ఏడాది కంటే ఈ విద్యా సంవత్సరం 26 మంది విద్యార్థినీ లను కొత్తగా అడ్మిషన్లు చేర్చుకోవడం జరిగిందని మండల ఎం ఈ ఓ రహీం బి తెలిపారు. సోమవారం స్థానిక బాలికల ఉన్నత



పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం అత్యధికంగా బాలికలను పాఠశాలలో



చేర్చుకోవడం జరిగిందని, ఈ పాఠశాల ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. దీంతో పాటుగా ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలతో మండలంలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల



సంఖ్య పెరగడానికి ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని, ఈ కృషి ఫలితంగానే ఈ పాఠశాల లో విద్యార్థినీల సంఖ్య పెరిగిందని ఆమె అన్నారు. బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు మరెన్నో మండల స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మహిళలు అని రంగాల్లో ఎంతో పట్టుదలతో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అందుకు బాలికలు ప్రతి ఒక్కరు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆమె కోరారు. ఈ నూతన విద్యా సంవత్సరంలో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని కోరారు . అనంతరం విద్యార్థినిలకు ఉపాధ్యాయులకు మిఠాయిలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సత్యవతి ,లతా ,నాగమణి, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు నగరంలో "మిషన్ గ్రీన్" కార్యక్రమ ఏర్పాటు చేసిన నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర




(7-7-2025 నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): గుంటూరు నగరంలో "మిషన్ గ్రీన్" ద్వారా గ్రీన్ గుంటూరు ఏర్పాటుకు మరియు నగరంలో వీధి వ్యాపారుల క్రమబద్ధీకరణకు



ఏర్పాటు చేయనున్న "స్ట్రీట్ వెండింగ్ జోన్ల" ఏర్పాటు పై నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన "స్టేక్ హోల్డర్స్" సమావేశం నందు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులనుద్దేశించి మాట్లాడుతున్న గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) . ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐ.ఏ.ఎస్ కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, బొడ్డుపల్లి స్మితా పద్మజ, సిటీ ప్లానర్ రాంబాబు, CMOH డాక్టర్ అమృతం, ఈఈ సుందర్ రామిరెడ్డి, పిఓ రామారావు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కొందాలమ్మతల్లి శాఖంబరీ ఉత్సవాలు



గుడివాడ, జులై 7 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ): కృష్ణాజిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న శాకంబరీ ఉత్సవాల్లో భాగంగా శ్రీ సోమవారం శాకంబరీ దేవి అలంకరణలో భక్తులకు కొండాలమ్మతల్లి దర్శనమిచ్చారు.11 టన్నుల కూరగాయలు, 250 కిలోల ఆకుకూరల అలంకరణలతో దేవస్థానంలో జరుగుతున్న శ్రీ శాకంబరీ దేవి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని ఆలయ కార్యదర్శి తెలిపారు.

## అసంపూర్తిగా ఉన్న చెర్లగూడ బ్రిడ్జిని పూర్తి చేయాలి...

### చేవెళ్ల ఆర్డీవో ఏ.ఓ రాజశేఖర్ కు వినతిపత్రం
### మాల సంక్షేమ సంఘం నాయకులు.
### లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునిస్తాం.
### మాల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు.



చేవేళ్ల నియోజకవర్గం **(నేటి శుభోదయ):** చర్లగూడ గ్రామ బ్రిడ్జి అసంపూర్తిగా ఉండడంతో గ్రామ ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్ని సోమవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ రాజశేఖర్ కు వినతిపత్రం ఆ బ్రిడ్జిని వివిధ రోడ్లను అన్నింటిని కలిపి శంకుస్థాపన చేసి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్న అప్పటి నుండి ఇప్పటి వరకు 30 % కూడా పనులు పూర్తి కాకపోవడంలో జాప్యం ఏమిటో అర్థం కావడం లేదు. నిధులు పెద్ద మొత్తంలో మంజూరు అయిన్నప్పటికి బ్రిడ్జి,రోడ్ల పనులు ముందుకు సాగడం లేదు. అంతే కాకుండా గతంలో ఇదే వాగులో గ్రామస్తులు ఇద్దరు మరణించారు.అన్ని అన్ని గుర్తు చేశారు అయినప్పటికి అధికారుల నిర్లక్ష్యం ఉందా, లేకపోతే రాజకీయాల ప్రభావమా అనేది అర్థం కాకుండా ఉన్నది. మూడు సంవత్సరాల క్రితం నాడు చెర్లగూడ బ్రిడ్జి, షాబాద్ మెయిన్ రోడ్డు నుండి అప్పల్లిగూడ రోడ్డు, చెర్లగూడ నుండి చెరువు కట్ట వరకు రోడ్డు మొత్తానికి కలిపి 9 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినప్పటికీ ఇంత కాలయాపన జరుగడానికి కారణాలు ఏమిటనేది గ్రామస్తులకు అంతు చిక్కడం లేదని అన్నారు. అంతే కాకుండా వర్షాలు కురుస్తున్న సమయంలో గ్రామ ప్రజలకు విద్యార్థులకు, రైతులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాబట్టి ఇప్పటికైనా సంబందించిన అధికారులు స్పందించి చెర్లగూడ బ్రిడ్జి మరియు రోడ్లకు సంబందించిన ఏర్పాటు పనులను వేగవంతం చేయాలనీ లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా గ్రామ ప్రజలందరిని చైతన్యం చేసి బ్రిడ్జి మరియు రోడ్లను పూర్తి చేసేవరకు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం చేస్తామని తెలియజేయడం జరుగుతుందనీ అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి చొక్కంపేట చంద్రశేఖర్, జిల్లా నాయకులు మల్కాపురం సత్యనారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలు(రైలుపేట) గ్రామము లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం లో పాల్గొన్న వేమూరు శాసన సభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ /ప్రకాశం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము లో వేమూరు శాసన సభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. భట్టిప్రోలు(రైలుపేట) గ్రామము లోని ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మై టిడిపి ఆప్ ద్వారా అప్డేట్ చేశారు.



భట్టిప్రోలు(రైలుపేట) మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేమూరు శాసనసభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు పాల్గొన్నారు ఈ సమావేశంలో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు నాయకులు మీద ఉంది. ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగేమీ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వారికి తెలియజేసి, ఇంకా వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నోట్ చేసుకొని నా దృష్టికి తీసుకురావాలి. మీరు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసినప్పుడు వెంటనే అక్కడే మై టిడిపి ఆప్ లో ప్రోగ్రాంను అప్డేట్ చేయాలి. అలాగే ఇంకా మిగిలిపోయి ఉన్నటువంటి అనుబంధ సంఘాల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలి. బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలు కుటుంబ సాధికార సారథులను వెంటనే నియమించుకోవాలి. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు(రైలుపేట) మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుపరిపాలనపై అవగాహన కలిగి ఉండాలి

### రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్



విజయవాడ, జులై 7 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ): కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో చేపట్టిన సుపరిపాలనను ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటా వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశామని రాష్ట్ర శాలివాహన ( కుమ్మరి) కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ అన్నారు. సోమవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసరం తూర్పు నియోజకవర్గంలోని 13వ డివిజన్276 బూతులో క్లస్టర్ 002 పరిధిలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర తెలుగు రైతు విభాగం ఉపాధక్ష్యులు గద్దెప్రసాద్, డివిజన్ అధ్యక్షులు నూతి లక్ష్మిశ్రీనివాస్,డివిజన్ మహిళా అధ్యక్షురాలు శొంఠి సాయిలక్ష్మి డివిజన్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

## ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ

## ఇబ్రహీంపట్నం రహదారి పైన నిరసన చేపట్టారు



ఇబ్రహీంపట్నం జూలై 7 (నేటి శుభోదయ): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటి ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8700 కోట్లు స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని సాగర్ రహదారిపై ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే వై ప్రణయ్, బి. శంకర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి ప్రభుత్వాలు అన్నారు. విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపోవడంతో తమ పై చదువుల కోసం సర్టిఫికేట్స్ కోసం కళాశాల యాజమాన్యాల దగ్గరికి వెళితే



ఫీజులు కడితే తప్ప సర్టిఫికెట్స్ ఇవ్వలేము అంటున్న పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన విద్యార్థులకు ఇవ్వాల్సిన 8700 కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పటికీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం సిగ్గుచెట్టు అన్నారు. ఒక పక్క కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం విడుదల చేయకపోతే క్లాసులు నడపాకుండా తరగతుల బహిష్కరిస్తున్న దుస్థితి నెలకొన్నది దీని ద్వారా విద్యార్థులు తమ క్లాస్ లను నష్టపోతున్నారు ఇంత జరుగుతున్న విద్యావ్యవస్థ పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అన్నారు జిల్లాలో విద్యార్థులకు దాదాపు 75 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయి రేవంత్ రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తా అన్నారు కానీ ఆచరణలో మాత్రం శూన్యం అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి శ్రీకాంత్ ఎం శ్రీకాంత్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వంశీ తరం నాయకులు విప్లవ్ లక్ష్మణ్ చరణ్ అజయ్ వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు

# మన్యంలో ప్రతి చిన్నారి ఒక జ్యోతిబాయి సావిత్రి బాయి పూలే లు కావాలి

### గిరిపుత్రులకు కొండంత అండగా......శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ.

### విద్యతోనే పేదరికం పోతుంది.... డా. కృష్ణ చైతన్య స్వామి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 07, (నేటి శుభోదయ): ,మన్యం లో అనేక సేవలు చేస్తున్న నృసింహ సేవా వాహిని సంస్థ గత కొన్ని సంవత్సరాలనుండి గిరిపుత్రులకు కొండంత అండగా నిలుస్తూ పేద బిడ్డలకు అక్షర జ్ఞానాన్ని అందిస్తున్నది. ప్రతి సంవత్సరం విద్యావికాసం అనే కార్యక్రమం ద్వారా కొన్ని వేల మంది చిన్నారులకు నోట్ బుక్స్ తో పాటు బ్యాగు లు ఇతర స్టేషనరి కిట్లు చేసి మన్యంలో పేద బిడ్డలకు ఓ వరం లా సేవలందిస్తున్నది



శ్రీనృసింహ సేవా వాహిని. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ



మన్యం లో అనేక గ్రామాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని పేదరికం రూపుమాపే సాధనం విద్య అని విద్యతోనే అభివృద్ధి ఉంటుందనే సంకల్పం తో దారితెన్ను లేని మారు మూల పల్లెల్లో ఈ విద్యా సంవత్సరం సుమారు 1500 మంది చిన్నారులకు ఈ బ్యాగుల కిట్లను అందజేశామని అన్నారు. ఈరోజు చర్ల మండలం లోని బూరుగుపాడు, చింతగుప్ప, ఆర్ కొత్తగూడెం గ్రామాలతో పాటు దుమ్ముగూడెం మండలం కొత్తదుమ్ముగూడెం లో సైతం చిన్నారులకు ఈరోజు బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మేము సమాజ శ్రేయస్సు కోసం పని చేస్తున్నామని మేము చేస్తున్న సేవలు కనీసం ఒక్క కుటుంబం లో వెలుగులు నింపినా చాలని, ఇలా ప్రతి కుటుంబం లో మార్పులు వస్తే జన్మనిచ్చిన నేలకు సేవలు చేశామనే మా సంకల్పం నెరవేరుతుందని కేవలం విద్య ద్వారానే పురోగతి ఉంటుందని ఒక పేదవాన్ని ఉన్నతునిగా చేసే సాధనం విద్య మాత్రమే నని అన్నారు. సమాజ సేవే లక్ష్యం గా సాగుతున్న మా సేవా ప్రపంచం లో ఎంతో మంది ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలందిస్తూ తరిస్తున్నారని నిజంగా హరిజన గిరిజన పల్లెల్లో ప్రతినిత్యం శ్రీనృసింహ భక్త కుటుంబం చేస్తున్న సేవలు అమోఘం అని అన్నారు. ఇంత చక్కని సేవలు మన్యం లో అందిస్తున్న సంస్థ సభ్యులకు మన్యం బిడ్డలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి, ట్రస్టీ శ్రీధర్ శర్మ,సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలకు మైక్ సెట్,సౌండ్ సిస్టమ్ స్పీకర్ లను అందజేసిన ఈరవత్రి రాజశేఖర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 7(నేటి శుభోదయ)ఆర్మూర్: ఆర్మూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థుల విన్నపం మేరకు ఈ.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్16 వేల రూపాయల విలువగల మైక్ సెట్,స్పీకర్ సౌండ్ సిస్టమ్ వితరణ చేశారు,గత వారం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ విజయానంద్ రెడ్డి,లెక్చరర్ లు,విద్యార్థులు ఈ.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ని ఆర్మూర్ ఫౌండేషన్ కాయాలయంలో కలిసి,తమ కాలేజీకి మైక్ సెట్ లేదని,ఏ కార్యక్రమం జరిగినా అస్సలు మైక్ సెట్ లేదని,దాని వల్ల ఏ ప్రోగ్రామ్ చేయలేక పోతున్నామని ఫౌండేషన్ తరపున సహాయం చేయమని కోరగా,దానికి సమ్మతించి రాజశేఖర్ మైక్ సెట్ కొని కాలేజీ యాజమాన్యానికి ఈరోజు అందించారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు ఆనందం,హర్షం వ్యక్తం చేసి రాజశేఖర్ కి ధన్యవాదాలు తెలిపారు,కార్యక్రమం లో లెక్చరర్ లు బట్టు.నరేందర్,జి. శ్రీనివాస్,ఏ.చంద్రమోహన్, యం.లక్మన్,పి.నరేశ్, జె.గంగాధర్,అర్గుల్‌సురేష్,ప్రముఖ రియల్టర్ అంకాపూర్ రాజేష్,వ్యాపారవేత్త జక్కుల చంద్రశేఖర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

# ఆహార భద్రత కార్డుదారులు అందరూ రేషన్ షాపులలో ఈకెవైసి చేయించుకోవాలి

### : జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్

### వాణిజ్య అవసరాలకు నాన్ డొమెస్టిక్ సిలిండర్లను ఉపయోగించాలి

ఖమ్మం,**(నేటి శుభోదయ):** ప్రభుత్వ ఆదేశాలనుసారం ఆహారభద్రత కార్డుదారులు అందరూ రేషన్ షాపులలో ఈకెవైసి చేయించుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 4,15,905 ఆహార భద్రత కార్డులకు 12,03,943 మొత్తం యూనిట్లకు గాను 9,64,236 యూనిట్లు మాత్రమే ఈకెవైసి చేయించుకున్నారని, మిగిలిన సభ్యులు అందరూ వెంటనే ఈకెవైసి చేయించాలని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ స్టాఫ్ తనిఖీలలో ఖమ్మం నగరంలో వాణిజ్య సముదాయాలలో అనగా హోటల్స్, హాస్టల్స్, రెస్టారెంట్లలో గృహ ఉపయోగానికి వాడాల్సిన గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తున్నట్లు తెలిసి, వారిపై 6 ఏ కేసు నమోదు చేస్తూ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. వాణిజ్య అవసరాలకు నాన్ డోమెస్టిక్ సిలిండర్లను ఉపయోగించాలని, లేని యెడల అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భద్రాచలంలో పలు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, జూలై 07, (నేటి శుభోదయ): దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానమును టెంపుల్ సిటీగా పాత పూర్వ వైభవంగా తేవడానికి భూ సమస్య ఉండుటవలన దేవస్థానం అభివృద్ధి చేయడానికి జాప్యం జరిగిందని, దేవాలయం మాడవీధుల చుట్టూ ఉన్న ఇంటి యజమానులు సమ్మతించటం తో కావలసిన నిధుల కోసం సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే నిధులు విడుదల





చేయడంతో మాడవీధుల విస్తరణ ప్రక్రియ ప్రారంభమైందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార మరియు చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి చేయడానికి భూ సేకరణ కోసం ఎన్నో సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న మాడ వీధుల ఇంటి యజమానులను ఒప్పించడానికి రెవెన్యూ యంత్రాంగం అహర్నిశలు శ్రమించి ఎంతో కృషి చేసిందని అన్నారు. అందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, దేవస్థానం అభివృద్ధి నిధుల కోసం ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ మంత్రివర్యులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నియోజకవర్గ శాసనసభ్యులు అందరం కలిసి మంత్రుల దృష్టికి తీసుకొని పోయి వారి ద్వారా సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే భద్రాచలం దేవస్థానం అభివృద్ధి కొరకు మొదటి విడతగా 33 కోట్ల రూపాయలు విడుదల చేశారని, ఇంకా నాలుగు కుటుంబాలు మిగిలిపోయాయని ,వారికి కూడా నిధులు ఇప్పించి మాడవీధుల విస్తరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో చేసి దానికి సంబంధించిన ఫైలును సీఎం దృష్టికి తీసుకొని పోయి, దేవదాయ శాఖ ఆగమ పండితుల ప్రకారము దేవస్థానం అభివృద్ధికి పనులు ప్రారంభిస్తామని అన్నారు. దేవస్థానం అభివృద్ధికి మాడవీధుల విస్తరణ చేయడానికి అక్కడ నివాసం ఉంటున్న కుటుంబాలను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్డీవో, తాసిల్దార్ సమిష్టిగా కుటుంబాల వారిని ఒప్పించి దేవస్థానం అభివృద్ధికి సహకరించారని అందుకు ఆ కుటుంబాల వారికి ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా అడ్మినిస్ట్రేషన్ కు నష్టం జరగకుండా మాడవీధులలో నివాసం ఉన్న కుటుంబాలకు మంచి జరిగేలా వారికి ఇండ్లు ఇప్పిస్తామని, జీవనోపాధి కొరకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసుకోవడానికి అవకాశం కల్పించాలని మాడవీధుల యజమానులు కోరినట్లు తన దృష్టికి వచ్చిందని, తప్పకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాని కి నా తరఫున ప్రయత్నాలు చేస్తానని, దేవస్థానం అభివృద్ధికి సహకరించిన ఆ కుటుంబాల వారికి జీవనోపాధి కల్పించడానికి తప్పనిసరిగా ప్రయత్నిస్తానని అన్నారు. అంతకుముందు భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ సెంటర్ నుండి చర్ల రోడ్డు వరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో కోటి 15 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు నిర్మాణం చేపట్టే శిలాఫలకాన్ని ఆయన శంకుస్థాపన చేసి, దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను పరిశీలించి మాడవీధుల పక్కన ఉన్న హోటల్లో జిల్లా అధికారులతో కలిసి టీ తాగుతూ కాసేపు సేద తీరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో దామోదర్ రావు, భద్రాచలం తాసిల్దార్ జగదీష్ ప్రసాద్, పంచాయతీ రాజ్ ఈ ఈ సత్యనారాయణ, డి ఈ ఇర్ఫాన్, ఏఈ శ్రీరామ్, మిషన్ భగీరథ ఏఈఈ రాజారావు, జి పి ఈవో శ్రీనివాస్ మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలి

### ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వారం రోజులలో పూర్తి చేయాలి

### మధిర పట్టణంలో జిం2 విధానంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళిక

### ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ, తదితర అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం,**(నేటి శుభోదయ):** జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, దీనికి అవసరమైన పటిష్ట ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ,





తదితర అంశాలపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి, పైలెట్ ప్రాజెక్టు క్రింద వాటిని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. తెలంగాణ విద్య కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. 15 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ గా అభివృద్ధి చేయాలని, ఎటువంటి పొరపాట్లు రాకుండా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, దీనికి అవసరమైన నిధులను ప్రత్యేకంగా ఎస్.డి.ఎఫ్, సిఎస్ఆర్ నిధుల ద్వారా మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 12 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. 15 ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు తయారు చేసి తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆమోదం తీసుకుని అవసరమైన పరిపాలన ఉత్తర్వులు జిల్లా స్థాయిలో జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా ఈ అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. మధిర పట్టణంలో జిం2 మోడల్ లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. 13 ఎకరాల స్థలం గుర్తించామని, అక్కడ 427 ఇండ్లు నిర్మించడానికి ప్రణాళికలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గుడిసెల్లో ఉంటున్న పేదలను ఎంపిక చేసి ఇండ్లు మంజూరుకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్




మండలం, సత్తుపల్లి, వైరా, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కూడా పెండింగ్ ఇండ్ల మంజూరు కోసం లబ్దిదారుల ఎంపిక బఫర్ జాబితాతో కలిపి సిద్ధం చేయాలని అన్నారు. ఇందిరా మహిళా డైరీ క్రింద అవసరమైన షెడ్స్ ఉపాధి హామీ క్రింద నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటనకు కట్టుదిట్ట ఏర్పాట్లు చేపట్టాలి



### కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ

మచిలీపట్నం జూలై 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : ఈనెల 10వ తేదీన జిల్లాలో గౌరవ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డికే బాలాజీ అధికారులను ఆదేశించారు. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం 6 వ స్నాతకోత్సవం ఈనెల 10వ తేదీన ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టులో జరగనున్న నేపథ్యంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్షన్ గీతాంజలి శర్మతో కలిసి ఆ ట్రస్టు ను సందర్శించి భద్రత ఏర్పాట్లు పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్వర్ణ భారత్ ట్రస్టులో ప్రవేశించగానే ఎదురుగా ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి గౌరవ రాష్ట్ర గవర్నర్ పూలమాల వేస్తారని, ఆ విగ్రహం చుట్టూ పరిశుభ్రంగా ఉంచాలని, పూలతో సుందరంగా అలంకరించాలని సూచించారు ప్రవేశ మార్గంలో పందిళ్లు, మొక్కల కుండీలు, కార్పెట్ తదితర ఏర్పాట్లు సజావుగా చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్క అంశానికి సంబంధించి ఒక వ్యక్తిని ఒక అధికారికి బాధ్యత అప్పగించాలని జిల్లా కలెక్టర్ విశ్వవిద్యాలయం డీన్ కు సూచించారు. విజయవాడ నుంచి స్వర్ణ భారత్ ట్రస్ట్ కు వచ్చే మార్గంలో రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. గవర్నర్ కోసం గ్రీన్ రూమ్ లో సోఫా, మంచి విద్యుత్ దీపాలతో మంచినీరు, తేనీరు తదితర వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా మందిరంలో జరిగే కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని, వేదికను సుందరంగా అలంకరించాలని, వేదిక పైన ఇరువైపులా పోడియంలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా మందిరంలో సీటింగ్ ఏర్పాట్లు, అలంకరణ ఈనెల 9వ తేదీ ఉదయానికి పూర్తి చేయాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ప్రత్యక్ష ప్రసారం తదితర ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతున్న దృష్ట్యా అంతకు ముందుగానే విద్యార్థులందరూ వారికి కేటాయించిన సీట్లలో ముందుగానే కూర్చునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేదికకు ఎదురుగా ఉన్న ప్రదేశంలో గవర్నర్ తో పాటు బంగారు పతక విజేతలు, డిగ్రీ పొందే విద్యార్థుల గ్రూప్ ఫోటో కు అన్ని ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. ట్రస్టు లోపల, బయట చుట్టు పక్కల చెత్తాచెదారాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈనెల 10 వ తేదీన గౌరవ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ గారు స్వర్ణ భారత్ ట్రస్టులో జరుగుతున్న వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం 6 వ స్నాతకోత్సవంలో పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. గవర్నర్ ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమం సజావుగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వెంట విశ్వవిద్యాలయం డీన్ ప్రసన్నకుమార్, . అసోసియేటెడ్ డీన్ దొరాజీరావు, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, మెప్మా పీడీ సాయిబాబు, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, డిపిఓ జే అరుణ, ఉద్యాన అధికారి జే.జ్యోతి, డీఎంహెచ్వో డాక్టర్ శర్మిష్ఠ ,సి పి డి సి ఎల్ ఎస్ ఇ సత్యానందం, జిల్లా ఆహార భద్రత అధికారి గోపాలకృష్ణ, ప్రొఫెసర్ ఉమా కృష్ణ, డీఎస్పీ శ్రీనివాసరావు, ట్రస్ట్ ఇన్చార్జి పరదేశి, అగ్నిమాపక అధికారి అహ్మద్, ఎం వి ఐ సుబ్బారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 10న తల్లిదండ్రుల సమావేశాన్ని విజయవంతం చేయాలి

### కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ



మచిలీపట్నం జూలై 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ నుండి సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశం ఏర్పాట్లపై జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 10వ తేదీన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆదేశించిందన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే ఇటువంటి సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈసారి ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలన్నింటిలో మెగా సమావేశాన్ని నిర్వహించాలన్నారు. ఈ సమావేశం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించాలని చివరగా సహపంక్తి భోజనం తో ముగించాలన్నారు. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు మరి ముఖ్యంగా తల్లికి వందనం లబ్ధిదారులందరూ తప్పనిసరిగా వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముందుగానే వక్తృత్వం వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించాలన్నారు. తల్లిదండ్రులకు ఆరోజున మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, టగ్ ఆఫ్ వార్ వంటి పోటీలు నిర్వహించాలన్నారు. తల్లికి వందనం లబ్ధిదారులకు వారి అభిప్రాయాలను తెలిపే విధంగా అవకాశాలు కల్పించాలన్నారు. ఈ జూమ్ మీటింగ్లో జిల్లా విద్యాధికారి పివిజే రామారావు, జిల్లాలోని మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులుగా బిల్లా మహేష్ నియామకం

### తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సర్వసభ సమావేశం లో నిర్ణయం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 7(నేటి శుభోదయ): తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం యొక్క రాష్ట్ర సర్వసభ సమావేశం ఆదివారం (జూలై 6, 2025) యాదాద్రి జిల్లాలో ఘనంగా జరిగింది.ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బిల్లా మహేష్ నియమితులయ్యారు. అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి ఆదేశానుసారం,రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి బిల్లా మహేష్కు నియామక పత్రాన్ని అందజేశారు.పద్మశాలి ఐక్యతకు పాటుపడి,సంఘాల అభివృద్ధి కొరకు కృషి చేయాలని ఈ సందర్భంగా మురళి సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం,రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి రామచంద్రారావు, మరియు ఎస్సార్ సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

# "దేవా ఫుడ్ కోర్ట్" ను ప్రారంభించిన

### చేవెళ్ళ ఎమ్మెల్యే "కాలే యాదయ్య"



చేవెళ్ల నియోజకవర్గం (నేటి శుభోదయ): ప్రతి నిధి జులై 07: శంకర్ పల్లి పట్టణంలో



సోమవారం నాడు నూతనంగా ఏర్పాటుచేసిన "దేవా ఫుడ్ కోర్ట్" ను చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీకి అస్వస్థత..

### శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు..ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్న వైద్యులు



విజయవాడ, జులై 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదురవడంతో, ఆయనను కుటుంబ సభ్యులు అత్యవసరంగా విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు.అయితే, వల్లభనేని వంశీ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు తెలుస్తుంది. వంశీ ఆరోగ్యాన్ని పర్యవేక్షించేందుకు వైద్యుల ప్రత్యేక బృందం నియమించబడింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నప్పటికీ, డాక్టర్లు కొద్ది రోజుల పాటు చికిత్స కొనసాగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై7(నేటి శుభోదయ): ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం,పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా ఈరోజు ప్రేమావతి పేట్ గ్రామ ఎమ్.ఆర్.పి.ఎస్ కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి చంద్రశేకర్ మాదిగ ఆధ్వర్యములో జెండాను ఆవిష్కరించడం జరిగింది, ఈ కారిక్రమములో జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ,శంకర్ రావు మాదిగ,పోతురాజు యాదయ్య మాదిగ,నాన్నగారి రాంచందర్ మాదిగ,గోల్కొండ రాజు కుమార్,గడ్డం సామెల్,యాదగిరి,ఎడ్లకాడి సూర్యం,లేవిరాజ్,నవీన్,వెంకటేష్,దావిద్,శ్రీహరి,ఎ.మహేందర్,శ్రీరామ్, కృష్ణ,గౌతమ్,జనార్దన్, మహేష్,అనిల్ కుమార్, సుమన్,నర్సింగ్,అక్షయ్,తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ను వెంటనే ప్రకటించాలి : ఆర్జేసి కృష్ణ



ఖమ్మం ,(నేటి శుభోదయ): మున్నూరు కాపు కార్పొరేషన్ ను వెంటనే ప్రకటించాలి అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ కోరారు.ఖమ్మం నగర పరిధి లోని 32వ డివిజన్ నూతన కమిటీ నీ సోమవారం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు లు వ్యవసాయమే ప్రధాన వృత్తి గా జీవనం సాగిస్తున్నారని తెలిపారు.కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి బడ్జెట్ ను కేటాయించడం వల్ల వారికి మేలు జరుగుతుందన్నారు. ఇప్పటి కే పాలకులు మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని,దీనిని వెంటనే నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం సంఘం నూతన కమిటీ నీ ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.నూతన గౌరవ అధ్యక్షులుగా మూలగుండ్ల శ్రీహరి,



అధ్యక్షులుగా కుమ్మరికుంట్ల సత్యనారాయణ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు కొత్తా సీతారాములు , మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని ఆలోచింపజేసేదే సాహిత్యం

### ఒకే వేదికపై మూడు పుస్తకాల ఆవిష్కరణ





ఖమ్మం,(నేటి శుభోదయ): సమాజాన్ని ఆలోచింపజేసేదే సాహిత్యమని ఆ దిశగా విస్తృత స్థాయిలో సాహిత్యం వెలువడాల్సి ఉందని పలువురు కవులు, వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ కవి ఏనుగు కిషోర్ బాబు రచించిన అడ్డుగోడలు కథా సంకలనం, నడుస్తున్న చరిత్ర అనే కవితా సంకలనం, కిషోర శతకం అనే మూడు పుస్తకాల ఆవిష్కరణ సభ సోమవారం స్థానిక జెడ్పి మీటింగ్ హాల్లో జరిగింది. నడుస్తున్న చరిత్రను మాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వరరావు ఆవిష్కరించగా అడ్డుగోడలు పుస్తకాన్ని ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్టు ప్రసేన్ ఆవిష్కరించారు. కిషోర శతకం పుస్తకాన్ని ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు -ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసేన్ అధ్యక్షతన జరిగిన సభలో కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ సమాజాన్ని ఆలోచింపజేసేదే సరైన సాహిత్యమని అటువంటి సాహిత్యం రావాల్సిన అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతైనా ఉందన్నారు. కిషోర్బాబు తన రచనల ద్వారా సమాజాన్ని ఆలోచింపజేశారని విభిన్న కోణాల్లో తన రచనల ద్వారా భావాలను వ్యక్తం చేశారన్నారు. మారిన ప్రజల ఆలోచనలను పొందుపర్చడంతో పాటు గత కాలపు గ్రామీణ వాతావరణాన్ని సైతం గుర్తుకు తెచ్చారని కొండబాల తెలిపారు. కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం కిషోర్ పుస్తకాల్లో కనిపించిందని సామాన్య వ్యవహారాల దగ్గర నుంచి పార్లమెంటు జరుగుతున్న తీరు వరకు నిర్భయంగా వాస్తవాన్ని వెల్లడించారన్నారు. -సమాజంలో వచ్చిన మార్పును సునిశిత పరిశీలన చేసిన కిషోర్బాబు వైవాహిక జీవితాలు, అప్పులు, మారిన జీవనశైలి, రాజకీయ -నేతల్లో వచ్చిన మార్పులు తద్వారా నెలకొన్న పరిణామాలు ఇలా ప్రతి విషయాన్ని విశదీకరించి అటు గద్యం, పద్యంలోనూ - వివరించారని తెలిపారు. ప్రసేన్ మాట్లాడుతూ తిరుమలేశుడు మకుటంగా రాసిన కిషోర శతకంలో వాస్తవాలను వెల్లడించారని పేరుకు తిరుమలేశుని పేరుతో భక్తి స్ఫూరించిన వాస్తవికత కవితల్లో చోటు చేసుకుందన్నారు. భౌతిక విషయాలనే కథా వస్తువుగా తీసుకుని మలిచిన తీరు ప్రశంసనీయమన్నారు. సభలో కవి కిషోర్ బాబు మాట్లాడుతూ చిన్నతనం నుంచే రాయడం అలవర్చుకున్నానని సామాజిక విషయాలపైన నా స్పందనను తెలియజేశానని వాటికి అక్షర రూపం ఇచ్చి పుస్తక రూపంలోకి తీసుకు రావడం జరిగిందన్నారు. తొలి పుస్తకాన్ని కిషోర్ మాతృమూర్తి ఝాన్సీకి అందించగా పుస్తక పరిచయాన్ని జనార్ధనసూరి నిర్వర్తించారు. సభలో ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్ ప్రస్తుత పరిస్థితులు, వస్తున్న సాహిత్యం అభినందనీయమని పాఠకుల సంఖ్య తగ్గిందని భావించవద్దని మంచి పుస్తకాలకు, సాహిత్యానికి ఎప్పటికీ ఆదరణ కొనసాగుతుందన్నారు. ఈ సభలో కెసిపి సిమెంట్ మేనేజర్ వజ్జా మధుసూదన్, తల్లాడ ఎంపిడివో ఏనుగు సురేష్ బాబు, పలువురు కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలు కరెంట్ మీటర్ల సమస్యలపై ధర్నా

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ



ఖమ్మం,(నేటి శుభోదయ): జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గల రమణ గుట్టలో భూ కబ్జాలు , రామచంద్రయ్య నగర్ ప్రాంతంలో కరెంట్ మీటర్ల సమస్యలపై సోమవారం ధర్నా చౌక్ లో బహుజన జేఏసీ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాధితులు ధర్నా నిర్వహించి , జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అంతకుముందు ధర్నా చౌక్ లో రజబలి నగర్ బి రమణ గుట్ట బాధితులు ఆడేపు తిరుపమ్మ , పల్లెబోయిన లక్ష్మీకాంత , కొండపల్లి సర్వయ్య లు మాట్లాడుతూ 2004లో సర్వే నసర్వే నెంబర్ 64లి లో ప్రభుత్వ భూమిని గుర్తించిన రెవెన్యూ అధికారులు ఆనాటి ఖమ్మం ఎంపీ రేణుక చౌదరి చేతుల మీదుగా తమకు పట్టాలు జారీ చేశారని తెలిపారు. పట్టాలు జారీ చేయక ముందు నుండి అక్కడ గుడిసెలు వేసుకొని జీవించే వారమని పేర్కొన్నారు. నేడు ఇది ప్రభుత్వ భూమి కాదని ప్రవేటు భూమి అని కొంత మంది దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. ఇంటి నిర్మాణాలకు గాను తాము పిల్లర్లు వేసుకుని , రేకుల షెడ్డులను ఏర్పాటు చేసుకొని బ్రతుకుతుండగా ప్రైవేట్ పెక్కులు ఇ ది తమ భూమి అని మా రేకుల షెడ్లు , పిల్లర్లను కూల్చివేసి తమ ప్లాట్లను ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి నష్టపరిహారం చెల్లించటంతో పాటు రీస్ సర్వే నిర్వహించి, తమ ప్లాట్లను తమకు అప్పగించాలని , ఈ విషయంలో మాపై నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని డిమాండ్ చేశారు. గత 25 సంవత్సరాల కాలం నుండి రామచంద్రయ్య నగర్ , హనుమాన్ నగర్ ప్రాంతాలలో పక్కా ఇళ్లను నిర్మించుకున నివసిస్తున తమకు ప్రభుత్వం కరెంటు సౌకర్యాన్ని కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం ఇక్కడ 400 మంది పేదలు నివసిస్తుంటే కేవలం 60 మందికి మాత్రమే పట్టాలు జారీ చేసి మిగతా వాళ్ళకి ఇవ్వలేదని పేర్కొన్నారు. నివాసముంటున్న అందరికీ పట్టాలు జారీ చేయాలని, కరెంట్ మీటర్లు , ఇంటి నెంబర్లు , తాగునీటి సౌకర్యం తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని బాధితులు రామచంద్రయ్య నగర్ , హనుమాన్ నగర్ బాధితులు జ్యోతి, శైలజ, గోవిందమ్మ , లక్ష్మి , సుజాత, నాగేంద్రమ్మ లు డిమాండ్ చేశారు. బహుజన జేఏసీ , ఎస్సీ ,ఎస్ టీ, బీ సీ ,మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు , దారా సంజీవరావు , జి. అఖిల్ , బానోతు బద్రు నాయక్, భూక్య ఉపేంద్ర బాయి లు మాట్లాడుతూ పేదల సమస్యలను జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కోర్టులో , కమిషన్లలో ఈ కేసులు పెండింగ్లో ఉండగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి , నివేదికను రూపొందించాలని సూచించారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులకు , రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు ఈ భూకబ్జాలు , ప్లాట్ల ఆక్రమణ , కరెంట్ మీటర్లు , అర్హులందరికీ పట్టాల విషయం గురించి నివేదించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర నాయక్ , త్రివేణి , వీరన్న నాయక్ , హనుమంతు , బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

### ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి : రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు



ఖమ్మం,(నేటి శుభోదయ): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి ఆయన సోమవారం శంఖారావం పూరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం సమయమత్తం అవుతుందని ఎన్నికలు ఎప్పుడూ నిర్వహించిన పార్టీ



శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు.గత ప్రభుత్వం పది ఏండ్లు అధికారంలో ఉండి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంచి పైగా లాభాల్లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పరుగులు పెడుతున్నాయని అన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఖర్గే ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో పార్టీ బలోపేతం చేసేందుకు అనుచరించాల్సిన వ్యూహం గురించి చర్చించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే అన్ని మండలాల్లో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సంస్థగా నిర్మాణ కోసం సమష్టి కృషి చేద్దాం అని అన్నారు.అంతే కాకుండా గ్రామస్థాయి నుండి అన్ని కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. సన్నాహక సమావేశాల్లో భాగంగా సత్తుపల్లి నుండి మొదలు పెట్టి పాలేరు వరకూ అన్ని మండలాల్లో పర్యటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం రాయల నాగేశ్వర రావు , మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ గౌడ్ లు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా, ప్రతి గ్రామంలో సమావేశం జరిపి అత్యధిక స్థానాలు గెలుపొందుతామని అన్నారు.ప్రజలకు మేము చేసే అభివృద్ధి, సంక్షేమాల గురించి వివరించి ఎన్నికల్లో గెలుపొందుతామన్నారు. 10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కంటే 18 నెలల కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, సంక్షేమమే ఎక్కువ ఉంది అని అన్నారు. మీరు 10 ఏళ్లలో వేసిన రోడ్ల కంటే మేము 18 నెలల్లో వేసిన రోడ్లు ఎక్కువ అని 10 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్కసారి కూడా రాములవారి నీ దర్శించుకొని కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన వెంటనే రాములవారి నీ దర్శించుకొని ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన మేమెక్కడ అని బీర్ఎస్ ను నిలదీశారు. మాకు బిఆర్ఎస్ అస్సలు పోటీనే కాదు, జిల్లాలో రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్ మర్చిపోయారని అన్నారు.9 రోజుల్లో 9 వేల కోట్లు ప్రజలకు రైతు భరోసా వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. అనంతరం సత్తుపల్లిలో ఏర్పాటు చేయనున్న సన్నాహక సమావేశానికి బయలుదేరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ కు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య హారతి ఇచ్చి తిలకం దిద్ది సాగనంపారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భానోత్ సోమ్లా నాయక్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,గజ్జి సూర్యనారాయణ, కొంటెముక్కల నాగేశ్వరరావు, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేంద్ర ,బోజెడ్ల సతీష్ ,ఊరుకొండ చంద్రిక,నీలవేణి, సుగుణ, సుకన్య, బలుసు లక్ష్మీ, సుగుణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వాకమల్ల రత్నమ్మ మృతదేహానికి నివాళులర్పించిన గంగసాని, చప్పిడి



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): పామూరు మండలం మోపాడు పంచాయితీ వాకమల్లవారిపల్లి గ్రామానికి చెందిన వాకమల్ల రత్నమ్మ (51) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని ఈరోజు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వైయస్ఆర్సీపీ పామూరు మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, పామూరు జెడ్పీటిసి చప్పిడి సుబ్బయ్య. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, కల్లూరి వెంకటేశ్వర్లు, వాకమల్ల నరసింహారెడ్డి, మునగల నారాయణ రెడ్డి, జి రామిరెడ్డి,కందుల కొండారెడ్డి, వాకమల్ల పోలీరెడ్డి, ఎం అర్జున్, కందుల మహేష్ రెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# దొంగల ముఠాను పట్టుకున్న గుడివాడ సి. సి. ఎస్ పోలీసులు

### ఐదు లక్షలు విలువచేసే బంగారం, సెల్ ఫోన్ స్వాదీనం

### రివార్డ్ లను అందించిన డి. ఎస్. పి. ధీరజ్ వినీల్



గుడివాడ, జులై 7 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): జైలు పక్షుల మధ్య స్నేహం ముఠాగా ఏర్పడి పలు జిల్లాల్లో చోరీలకు పాల్పడిన ముఠాను గుడివాడ సి. సి. ఎస్. పోలీసులు పట్టుకున్నారని గుడివాడ డి. ఎస్. పి. ధీరజ్ వినీల్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంతర్ జిల్లాల దొంగల ముఠాను చాకచక్యంగా పామర్రు పోలీసులు పట్టుకున్నారన్నారు.డి.ఎస్.పి వినీల్ మాట్లాడుతూ పామర్రు మండలం మలయప్పన్ పేటలో జరిగిన చోరీ కేసులో ఐదుగురు అంతర్ రాష్ట్ర దొంగల అరెస్ట్ చేసినట్టు తెలిపారు. వారి వద్ద నుంచి 5 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు, సెల్ఫోన్ స్వాధీణం చేసుకున్నామన్నారు. కృష్ణ, ఎన్టీఆర్,పశ్చిమ,ఏలూరు జిల్లాల్లో వేరు వేరు కేసుల్లో అరెస్టయి జైలుకెళ్ళిన ముఠా సభ్యులేనని, జైలు జీవితంలో ఏర్పడిన స్నేహం ముఠాగా ఏర్పడి చోరీలు మొదలుపెట్టా రని, ముఠా సభ్యుల్లో గుడివాడ, ఉయ్యూరు, కైకలూరు, ఏలూరు తదితర ప్రాంతానికి చెందిన వ్యక్తులేనని అన్నారు.